E-KABURU E-PAPER
# ఈ-కబురు
ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం
@ekaburu.com
(తేదీ) 09-06-2025 (వారం) సోమవారం హైదరాబాద్ పేజీలు–6 e-kaburu.com


తెలంగాణ బియ్యానికి బ్రాండింగ్ » 3లో



ప్రారంభించకుండానే శిథిలావస్థకు చేరిన ఖాజాగూడ ఇండోర్ స్టేడియం

## జీహెచ్ఎంసి గ్రౌండ్ లో నెట్ క్రికెట్.. గిడ్డర్ల మిక్సింగ్ ప్లాంట్
# ఖాజాగూడ స్టేడియంలో 'ప్రైవేటు' తిష్ట..
## అసాంఘిక శక్తులకు అడ్డాగా మారిన స్టేడియం గ్రౌండ్
### పుష్కరం దాటినా ప్రారంభానికి నోచుకోని మినీ స్టేడియం
### పుష్కర కాలం క్రితం శంకుస్థాపన...

**ఈ-కబురు, శేరిలింగంపల్లి : " కొండ నాలుక్కి మందేస్తే ఉన్న నాలుక ఉడిన చందంగా మారింది ఖాజాగూడ జీహెచ్ఎంసి గ్రౌండ్ పరిస్థితి. ఐటీ కారిడార్ పరిధిలో ఉన్న ఒక్కగానొక్క జీహెచ్ఎంసీ గ్రౌండ్ ఉనికి కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. ఇండోర్ స్టేడియం నిర్మిస్తామంటూ పుష్కర కాలం క్రితం పనులు ప్రారంభించిన అధికారులు ప్రభుత్వ స్థలాన్ని ప్రైవేట్ పరం చేస్తున్నారు. రాష్ట్రాలు విడిపోయినా... ప్రభుత్వాలు మారినా... ఏళ్లు గడుస్తున్నా... నిర్మాణం పూర్తయిన మినీ స్టేడియం ప్రారంభోత్సవానికి నోచుకోకపోగా, ప్లే గ్రౌండ్ లో బాక్స్ నెట్ క్రికెట్, గిడ్డర్లు తయారు చేసే మిక్సింగ్ ప్లాంట్ ఏర్పాటు చేసి నెలనెలా అద్దెల రూపంలో లక్షల రూపాయలను ప్రైవేట్ వ్యక్తులు జేబుల్లో వేసుకుంటున్నారు. జీహెచ్ఎంసి అధికారులు సైతం తమేం తక్కువ కాదంటూ ప్లే గ్రౌండ్ ను డంపింగ్ యార్డ్ గా మార్చారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారుల పట్టింపు లేకపోవడంతో ఆట స్థలం కాస్తా అసాంఘిక శక్తులకు అడ్డాగా మారింది. "**

శేరిలింగంపల్లి మండల పరిధిలోని గచ్చి బౌలి డివిజన్ ఖాజాగూడ గ్రామంలో ఉన్న జీహెచ్ఎంసి గ్రౌండ్ లో ఇండోర్ స్టేడియం నిర్మాణం చేపట్టేందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2012 జూలై 21వ తేదీన అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఖాజాగూడ గ్రామంలోని సర్వే నెంబరు 27లో ఉన్న 7.5 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న జిహెచ్ఎంసి గ్రౌండ్ లో మొదటి దశలో భాగంగా 2.10కోట్ల రూపాయల వ్యయంతో మినీ ఇండోర్ స్టేడియం నిర్మాణ పనుల కోసం ప్రాజెక్టు విభాగం ఆధ్వర్యంలో నాడు బీజం పడింది. కానీ శంకుస్థాపన అనంతరం కొద్దిమేర పనులు జరిగినా.. అనంతర కాలంలో సంవత్సరాల తరబడి మధ్యలోనే పనులు నిలిచిపోయాయి. ఓవైపు నిర్మాణం పూర్తిస్థాయిలో జరుగక పోగా, జరిగిన పనులు శిథిలావస్థకు చేరుకున్నాయి. గత ప్రభుత్వం 2019లో తిరిగి స్టేడియం పూర్తి చేసేందుకు మరోసారి పనులు చేపట్టింది. పనుల పూర్తి కోసం మరో 25 లక్షల రూపాయలు మంజూరు చేయడం, అవీ సరిపోక పోవడంతో మరో 11 లక్షల రూపాయల అదనపు నిధులను జిహెచ్ఎంసి మంజూరు చేసింది. చివరికి 2,700గజాల విస్తీర్ణంలో 4 బాడ్మింటన్ కోర్టులు, ఓ క్యారమ్స్ గది, అధునాతన సౌకర్యాలతో కూడిన మల్టి జిమ్, కోచ్ తో పాటు క్రీడాకారుల అవసరాల కోసం రెండు గదుల నిర్మాణం పూర్తి చేశారు. ఈ పనులు పూర్తయి 7ఏళ్లు గడుస్తున్నా నేటికి మినీ స్టేడియం ప్రారంభోత్సవం చేయకపోవడంతో ప్రస్తుతం మినీ స్టేడియం శిథిలావస్థకు చేరుకుంది.

తరువాయి 2లో


గ్రౌండ్ లోపల నిర్మాణ సంస్థ గిడ్డర్లు, సామాగ్రి


స్టేడియం వెనుక అనుమతిలేకుండా వెలిసిన బాక్స్ నెట్ క్రికెట్


గ్రౌండ్ లోపల కొనసాగుతున్న జిహెచ్ఎంసి చెత్త డంపింగ్ కేంద్రం

ఇంగ్లాండ్ టూర్‌లో కోహ్లీ, రోహిత్ లేకపోవడం నిరాశపర్చింది : క్రిస్ వోక్స్ » 6లో



డబ్బులు డూరికే రావు: ఐపీవోకి వస్తున్న లలితా జ్యువెలరీ » 4లో




ప్రపంచవ్యాప్తంగా తగ్గినా.. తెలుగు ఇండస్ట్రీ మెరుగ్గానే ఉంది: రానా » 5లో



ముగిసిన వేసవి సెలవులు » 3లో




# ముగ్గురికే పట్టం
## కొత్తమంత్రులుగా వివేక్, లక్ష్మణ్, శ్రీహరి



- రాజ్‌భవన్‌లో ప్రమాణం గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ
- దైవసాక్షిగా ప్రమాణం చేసిన ముగ్గురు.. హాజరైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు
- సరిగ్గా 9 నిమిషాల్లో ముగిసిన కార్యక్రమం.. 12:13–12:22 గంటల మధ్య ప్రమాణం
- ఎట్టకేలకు ఏడాదిన్నర తర్వాత కుదిరిన ముహూర్తం.. 15కు చేరిన కేబినెట్ సభ్యుల సంఖ్య




**ఇంకా మూడు బెర్తులు ఖాళీనే..**

ఈ కబురు, హైదరాబాద్: రాష్ట్ర మంత్రులుగా గడ్డం వివేక్ వెంకటస్వామి (చెన్నూరు), అడ్లూరి లక్ష్మణ్ కుమార్ (ధర్మపురి), వాకిటి శ్రీహరి ముదిరాజ్ (మక్తల్) లు ప్రమాణ స్వీకారం చేశారు. ఊహించినట్టుగానే ఈ దఫాలో ఈ ముగ్గురికే మంత్రులుగా అవకాశం లభించింది. ఆదివారం మధ్యాహ్నం 12:13 నిమిషాలకు రాజ్ భవన్‌లోని దర్బార్ హాల్‌లో ముగ్గురు మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమం సరిగ్గా 9 నిమిషాల్లో ముగిసింది. జాతీయ గీతాలాపన అనంతరం తొలుత వివేక్ వెంకటస్వామి, ఆ తర్వాత అడ్లూరి లక్ష్మణ్, అనంతరం వాకిటి శ్రీహరిల చేత గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రమాణం చేయించారు. దైవ సాక్షిగానే వివేక్ ఇంగ్లిష్‌లో, మిగిలిన ఇద్దరు తెలుగులో ప్రమాణం చేశారు. ఈ ముగ్గురిని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, సీఎం రేవంత్‌రెడ్డిలు పూలబొకేలు ఇచ్చి అభినందించారు. ప్రమాణ స్వీకారం అనంతరం మరోమారు జాతీయగీతాలాపనతో 12:22 నిమిషాలకు ప్రమాణ కార్యక్రమం ముగిసింది.

తరువాయి 2లో

# ఉన్నత విలువలకు చిరునామా దత్తాత్రేయ



**ఈ కబురు,హైదరాబాద్: పదవి ఉన్నా లేకున్నా బండారు దత్తాత్రేయపై ఉన్న గౌరవం ఏ మాత్రం తగ్గదని, పార్టీలకు అతీతంగా అందరూ ఆయన్ను గౌరవిస్తారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శిల్పకళావేదికలో జరిగిన హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆటో బయోగ్రఫీ 'ప్రజలకథే నా ఆత్మకథ' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో సీఎం పాల్గొని మాట్లాడారు.**

» 3లో

# టీ కాంగ్రెస్ లో
## బుజ్జగింపుల పర్వం



**ఈ కబురు : తెలంగాణ కాంగ్రెస్ లో బుజ్జగింపుల పర్వం కొనసాగుతోంది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మంత్రి పదవి రాకపోవడంతో తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. మంత్రి పదవి ఇవ్వకపోతే ఎమ్మెల్యే స్థానానికి రాజీనామా చేస్తానని, రాహుల్ గాంధీకి లేఖ రాస్తానని ప్రకటించి, సాయంత్రం 5 గంటలకు ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు.**

» 3లో

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే
## మాగంటి గోపీనాథ్ కన్నుమూత



- మూడు రోజులుగా వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఏపీ మంత్రి లోకేశ్ నివాళి
- పార్థివ దేహాన్ని చూసి కన్నీటిపర్యంతమైన మాజీ సీఎం కేసీఆర్
- ప్రభుత్వ లాంఛనాలతో

ఈ కబురు,హైదరాబాద్: : జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, హైదరాబాద్ జిల్లా భారాస అధ్యక్షుడు మాగంటి గోపీనాథ్ (62) కన్నుమూశారు. మూడు రోజులుగా వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న ఆయన ఆదివారం ఉదయం 5.45 గంటలకు తుదిశ్వాస విడిచినట్లు గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రి వైద్యులు ప్రకటించారు. కొన్నాళ్లుగా ఆయన మూత్రపిండాల సమస్యతో బాధపడుతున్నారు. 3 నెలల క్రితం సైతం అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి కోలుకున్నారు. గురువారం తీవ్ర గుండెపోటు రావడంతో ఏఐజీలో చేర్పించగా చికిత్స పొందుతూ కన్నుమూశారు. దీంతో భార్య సునీత, కుమారుడు వాత్సల్యనాథ్, కుమార్తెలు అక్షరనగ, దిశిర, కుటుంబసభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ సమాచారం తెలియగానే భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్..


తరువాయి 2లో

# నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో
## చేప ప్రసాదం పంపిణీ ప్రారంభం



**ఈ కబురు: ఎంతో కాలంగా సాంప్రదాయ పద్ధతిలో వస్తున్నా చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమం ఈ రోజు ప్రారంభం అయింది. ప్రతి సంవత్సరం మాదిరిగానే మృగశిర కార్తి సందర్భంగా హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో చేప ప్రసాదాన్ని ప్రజలకు అందజేశారు.**

» 3లో



## ఫోన్ ట్యాపింగ్ కేసు..
### హైదరాబాద్‌కు ప్రభాకర్‌రావు!

**ఈ కబురు,హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక సూత్రధారిగా ఉన్న ప్రభాకర్‌రావు హైదరాబాద్‌కు చేరుకున్నారు.**

» 2లో



11 ఏళ్ల ఎన్డీయే పాలన.. మహిళల అభివృద్ధిపై ప్రధాని ఆసక్తికర ట్వీట్

తరువాయి 3లో



లాస్ ఏంజెలెస్‌లో ఉద్రిక్తతలు.. నిరసనకారులకు ట్రంప్ హెచ్చరికలు

తరువాయి 3లో



బలోచ్ గుండెల్లో.. పాక్ 'నిర్బంధ' పిడుగు

తరువాయి 3లో

మొదటి పేజీ తరువాయి

# జీహెచ్ఎంసి గ్రౌండ్ లో నెట్ క్రికెట్.. గిడ్డర్ల మిక్సింగ్ ప్లాంట్
# ఖాజాగూడ స్టేడియంలో 'ప్రైవేటు' తిష్ట..

ప్రారంభించకుండానే శిథిలావస్థకు చేరిన ఖాజాగూడ ఇండోర్ స్టేడియం



ఈ-కబురు, శేరిలింగంపల్లి : " కొండ నాలుక్కి మందేస్తే ఉన్న నాలుక ఉడిన చందంగా మారింది ఖాజాగూడ జీహెచ్ఎంసి గ్రౌండ్ పరిస్థితి. ఐటీ కారిడార్ పరిధిలో ఉన్న ఒక్కగానొక్క జీహెచ్ఎంసి గ్రౌండ్ ఉనికి కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. ఇండోర్ స్టేడియం నిర్మిస్తామంటూ పుష్కర కాలం క్రితం పనులు ప్రారంభించిన అధికారులు ప్రభుత్వ స్థలాన్ని ప్రైవేట్ పరం చేస్తున్నారు. రాష్ట్రాలు విడిపోయినా... ప్రభుత్వాలు మారినా... ఏళ్లు గడుస్తున్నా... నిర్మాణం పూర్తయిన మినీ స్టేడియం ప్రారంభోత్సవానికి నోచుకోకపోగా, ప్లే గ్రౌండ్ లో బాక్స్ నెట్ క్రికెట్, గిడ్డర్లు తయారు చేసే మిక్సింగ్ ప్లాంట్ ఏర్పాటు చేసి నెలనెలా అద్దెల రూపంలో లక్షల రూపాయలను ప్రైవేట్ వ్యక్తులు జేబుల్లో వేసుకుంటున్నారు. జీహెచ్ఎంసి అధికారులు సైతం తమేం తక్కువ కాదంటూ ప్లే గ్రౌండ్ ను డంపింగ్ యార్డ్ గా మార్చారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారుల పట్టింపు లేకపోవడంతో ఆట స్థలం కాస్తా అసాంఘిక శక్తులకు అడ్డాగా మారింది. "

**పుష్కరం దాటినా ప్రారంభానికి నోచుకోని మినీ స్టేడియం**
**అసాంఘిక శక్తులకు అడ్డాగా మారిన స్టేడియం గ్రౌండ్**

**పుష్కర కాలం క్రితం శంకుస్థాపన...**

శేరిలింగంపల్లి మండల పరిధిలోని గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడ గ్రామంలో ఉన్న జీహెచ్ఎంసి గ్రౌండ్ లో ఇండోర్ స్టేడియం నిర్మాణం చేపట్టేందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2012 జూలై 21వ తేదీన అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఖాజాగూడ గ్రామంలోని సర్వే నెంబరు 27లో ఉన్న 7.5 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న జిహెచ్ఎంసి గ్రౌండ్ లో మొదటి దశలో భాగంగా 2.10కోట్ల రూపాయల వ్యయంతో మినీ ఇండోర్ స్టేడియం నిర్మాణ పనుల కోసం ప్రాజెక్టు విభాగం ఆధ్వర్యంలో నాడు బీజం పడింది. కానీ శంకుస్థాపన అనంతరం కొద్దిమేర పనులు జరిగినా.. అనంతర కాలంలో సంవత్సరాల తరబడి మధ్యలోనే పనులు నిలిచిపోయాయి. ఓవైపు నిర్మాణం పూర్తిస్థాయిలో జరుగకపోగా, జరిగిన పనులు శిథిలావస్థకు చేరుకున్నాయి. గత ప్రభుత్వం 2019లో తిరిగి స్టేడియం పూర్తి చేసేందుకు మరోసారి పనులు చేపట్టింది. పనుల పూర్తి కోసం మరో 25 లక్షల రూపాయలు మంజూరు చేయడం, అవీ సరిపోక పోవడంతో మరో 11 లక్షల రూపాయల అదనపు నిధులను జిహెచ్ఎంసి మంజూరు చేసింది. చివరికి 2,700గజాల విస్తీర్ణంలో 4 బాడ్మింటన్ కోర్టులు, ఓ క్యారమ్స్ గది, అధునాతన సౌకర్యాలతో కూడిన మల్టి జిమ్, కోచ్ తో పాటు క్రీడాకారుల అవసరాల కోసం రెండు గదుల నిర్మాణం పూర్తి చేశారు. ఈ పనులు పూర్తయి 7ఏళ్లు గడుస్తున్నా నేటికి మినీ స్టేడియం ప్రారంభోత్సవం చేయకపోవడంతో ప్రస్తుతం మినీ స్టేడియం శిథిలావస్థకు చేరుకుంది.

**ప్రైవేట్ వ్యక్తుల తిష్ట... నెలనెలా అద్దెలు వసూలు...**

పూర్తయిన మినీ స్టేడియాన్ని ప్రారంభించకుండా అధికారులు ప్రదర్శించిన నిర్లక్ష్యం ప్రైవేట్ వ్యక్తులకు ఆయాచిత వరంగా మారింది. దశాబ్దాల పాటు క్రీడాకారుల ఆటలతో కలకలలాడిన జిహెచ్ఎంసి గ్రౌండ్ లో ఓ నిర్మాణ సంస్థ గిడ్డర్ల మిక్సింగ్ ప్లాంట్ ను ఏర్పాటు చేసింది. ప్రస్తుతం ప్లాంటును తొలగించినా గిడ్డర్లు, సామాగ్రి డంపింగ్ కేంద్రంగా నిర్మాణ సంస్థ ఖాజాగూడ గ్రౌండ్ ను వాడుకుంటుంది. మినీ స్టేడియం వెనుక వైపు, గ్రౌండ్ లోపల కొన్ని రోజుల క్రితం ఏకంగా ఓ బాక్స్ నెట్ క్రికెట్ వెలిసింది. జిహెచ్ఎంసి గ్రౌండ్ లోపల అనధికారికంగా వెలసిన ఈ బాక్స్ నెట్ క్రికెట్ వేదికను నెలవారి అద్దె కింద వేరొకరు నడిపిస్తుండడం విశేషం. క్రీడాకారులను తీర్చిదిద్దాల్సిన జిహెచ్ఎంసి గ్రౌండ్ ప్రైవేట్ వ్యక్తుల కార్యకలాపాలకు అడ్డాగా మారడం శోచనీయం. గ్రౌండ్ లోపల ఏర్పాటు చేసిన వీటి ద్వారా నెలనెలా లక్షల రూపాయలు అద్దెల రూపంలో ప్రైవేటు వ్యక్తుల జేబుల్లోకి వెళ్తున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**గ్రౌండ్ లోపల డంపింగ్ యార్డ్...**

ఖాజాగూడ గ్రౌండ్ లో ఓవైపు ప్రైవేట్ వ్యక్తుల ఆగడాలు కొనసాగుతుండగా, మరోవైపు జిహెచ్ఎంసి అధికారులు నిర్లక్ష్యంగా డంపింగ్ యార్డును ఏర్పాటు చేయడం విశేషం. జిహెచ్ఎంసి అధికారులకు ఎక్కడా స్థలం దొరకనట్టు క్రీడాకారులు ఆడుకునే గ్రౌండ్ లోపల చెత్త డంపింగ్ యార్డ్ ను నెలకొల్పడం అధికారుల అనాలోచిత వైఖరిని తెలియజేస్తుంది. అధికారులు ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ ఎదురుగా కేవలం 100 మీటర్ల దూరంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డంపింగ్ యార్డ్ కారణంగా స్థానికంగా తీవ్ర దుర్గంధం వెదజల్లుతుందని వాపోతున్నారు. మరోవైపు గ్రౌండ్ ను పట్టించుకునేవారు లేకపోవడంతో అసాంఘిక శక్తులకు ఖాజాగూడ గ్రౌండ్ అడ్డాగా మారింది. రాత్రి అయితే తాగుబోతులు తిష్ట వేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. గ్రౌండ్ లోపల ఎక్కడ చూసినా మద్యం సీసాలు, పగిలిన బీరు బాటిళ్లు కనిపిస్తుండడం గ్రౌండ్ పరిస్థితికి అద్దం పడుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మినీ స్టేడియాన్ని ప్రారంభించాలని, ఖాజాగూడ గ్రౌండ్ ను పూర్తిస్థాయిలో క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.


గ్రౌండ్ లోపల నిర్మాణ సంస్థ గిడ్డర్లు, సామాగ్రి


స్టేడియం వెనుక అనుమతిలేకుండా వెలిసిన బాక్స్ నెట్ క్రికెట్


గ్రౌండ్ లోపల కొనసాగుతున్న జిహెచ్ఎంసి చెత్త డంపింగ్ కేంద్రం


గ్రౌండ్ లో ఎటు చూసినా మద్యం సీసాలు, పగిలిన బాటిళ్లు


గ్రౌండ్ లో ఎటు చూసినా మద్యం సీసాలు, పగిలిన

మొదటి పేజీ తరువాయి

# ముగ్గురికే పట్టం
## కొత్తమంత్రులుగా వివేక్, లక్ష్మణ్, శ్రీహరి



ఈ కబురు, హైదరాబాద్: రాష్ట్ర మంత్రులుగా గడ్డం వివేక్ వెంకటస్వామి (చెన్నూరు), అడ్లూరి లక్ష్మణ్ కుమార్ (ధర్మపురి), వాకిటి శ్రీహరి ముదిరాజ్ (మక్తల్)లు ప్రమాణ స్వీకారం చేశారు. ఊహించినట్టుగానే ఈ దఫాలో ఈ ముగ్గురికే మంత్రులుగా అవకాశం లభించింది. ఆదివారం మధ్యాహ్నం 12:13 నిమిషాలకు రాజ్‌భవన్‌లోని దర్బార్ హాల్‌లో ముగ్గురు మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమం సరిగ్గా 9 నిమిషాల్లో ముగిసింది. జాతీయ గీతాలాపన అనంతరం తొలుత వివేక్ వెంకటస్వామి, ఆ తర్వాత అడ్లూరి లక్ష్మణ్, అనంతరం వాకిటి శ్రీహరిల చేత గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రమాణం చేయించారు. దైవ సాక్షిగానే వివేక్ ఇంగ్లిష్‌లో, మిగిలిన ఇద్దరు తెలుగులో ప్రమాణం చేశారు. ఈ ముగ్గురిని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, సీఎం రేవంత్‌రెడ్డిలు పూల బొకేలు ఇచ్చి అభినందించారు. ప్రమాణ స్వీకారం అనంతరం మరోమారు జాతీయగీతాలాపనతో 12:22 నిమిషాలకు ప్రమాణ కార్యక్రమం ముగిసింది. నూతన మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ జి ప్రసాద్‌కుమార్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరావు, పొన్నం ప్రభాకర్, ధనసరి అనసూయ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీలతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కొత్త మంత్రుల కుటుంబ సభ్యులు, ఉన్నతాధికారులు, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. ప్రమాణ స్వీకార అనంతరం గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, సీఎం రేవంత్‌రెడ్డిలు, కేబినెట్ మంత్రులు గ్రూప్ ఫొటో దిగారు.



రాజ్‌భవన్‌లో వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్, గడ్డం వివేక్‌తో మంత్రులుగా ప్రమాణం చేయిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ. చిత్రంలో సీఎం రేవంత్



**మరో మూడు బెర్తులు ఖాళీగానే...**

కొత్తగా ముగ్గురు ప్రమాణం చేయడంతో రాష్ట్ర మంత్రివర్గ సభ్యుల సంఖ్య 15కు చేరింది. ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి, మరో 11 మంది కేబినెట్‌లో ఉన్నారు. వీరికి తోడు మరో ముగ్గురు కొత్తగా మంత్రులు కాగా, ఇంకా మూడు బెర్తులు ఖాళీగానే ఉండిపోయాయి. ఈ మూడు బెర్తులను కూడా వీలున్నంత త్వరలోనే భర్తీ చేయాలనే యోచనలో అధిష్టానం ఉన్నట్టు తెలిసింది. స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం రెండో దఫా కేబినెట్ విస్తరణ ఉంటుందనే చర్చ గాంధీభవన్ వర్గాల్లో జరుగుతోంది. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన సరిగ్గా సంవత్సరం ఏడు నెలల తర్వాత విస్తరణకు ముహూర్తం కుదిరింది. 2023, డిసెంబర్ 7న సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాగా, మళ్లీ 2025, జూన్ 8న తొలిదఫా విస్తరణ జరిగింది. అదిగో.. ఇదిగో అంటూ పలుమార్లు వాయిదా పడిన అనంతరం ఎట్టకేలకు ముగ్గురిని కేబినెట్‌లో తీసుకునేందుకు కాంగ్రెస్ అధిష్టానం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడం గమనార్హం.





మొదటి పేజీ తరువాయి

# ఫోన్ ట్యాపింగ్ కేసు.. హైదరాబాద్‌కు ప్రభాకర్‌రావు!



ఈ కబురు,హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక సూత్రధారిగా ఉన్న ప్రభాకర్‌రావు హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఈరోజు(ఆదివారం, జూన్8వ తేదీ) అమెరికా నుంచి హైదరాబాద్‌కు వచ్చారు ప్రభాకర్‌రావు. గత ప్రభుత్వంలో ఎస్ఐబీ చీఫ్‌గా ఉండి ట్యాపింగ్‌కు పాల్పడినట్లు ఆయనపై ఆరోపణలు వచ్చాయి.

ఈ క్రమంలోనే సుప్రీంకోర్టు ఆదేశాలతో ప్రభాకర్‌రావు సిట్ విచారణకు హాజరు కావడానికి నగరానికి వచ్చారు. రేపు(సోమవారం, జూన్9 వతేదీ ) సిట్ ముందు విచారణకు హాజరుకానున్నారు ప్రభాకర్‌రావు.

ప్రభాకర్‌రావును విచారిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. గత ప్రభుత్వంలో ఎవరు చెబితే ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారన్న దానిపై విచారణ జరుగనుంది. ఇక ఎంతమంది ఫోన్లు ట్యాపింగ్ చేశారన్న కోణంలో కూడా సిట్ అధికారులు దర్యాప్తు చేయనున్నారు. ప్రధానంగా రాజకీయ, సినీ ప్రముఖులు, జడ్జిలు, జర్నలిస్టుల ఫోన్లు ట్యాప్ చేసినట్లు ఆరోపణలున్నాయి.



మొదటి పేజీ తరువాయి

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కన్నుమూత


గోపీనాథ్ తనయుడిని ఓదారుస్తున్న కేసీఆర్.కేసీఆర్.


గోపీనాథ్ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన సీఎం రేవంత్‌రెడ్డి,


అంతిమ యాత్రలో పాడె మోస్తున్న కేటీఆర్, హరీశ్‌రావు


గోపీనాథ్ కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న కేసీఆర్, లోకేశ్. చిత్రంలో మాలోతు కవిత, సునీత లక్ష్మారెడ్డి, శైలిమ, బ్రాహ్మణి తదితరులు

ఈ కబురు,హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, హైదరాబాద్ జిల్లా భారాస అధ్యక్షుడు మాగంటి గోపీనాథ్ (62) కన్నుమూశారు. మూడు రోజులుగా వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న ఆయన ఆదివారం ఉదయం 5.45 గంటలకు తుదిశ్వాస విడిచినట్లు గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రి వైద్యులు ప్రకటించారు. కొన్నాళ్లుగా ఆయన మూత్రపిండాల సమస్యతో బాధపడుతున్నారు. 3 నెలల క్రితం సైతం అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి కోలుకున్నారు. గురువారం తీవ్ర గుండెపోటు రావడంతో ఏఐజీలో చేర్పించగా చికిత్స పొందుతూ కన్నుమూశారు. దీంతో భార్య సునీత, కుమారుడు వాత్సల్యనాథ్, కుమార్తెలు అక్షరనగ, దిశిర, కుటుంబసభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ సమాచారం తెలియగానే భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్.. నల్గొండ, ఖమ్మం జిల్లాల పర్యటనను రద్దు చేసుకుని ఆసుపత్రికి చేరుకున్నారు. కేటీఆర్, ఆయన సతీమణి శైలిమ, తనయుడు హిమాన్షు, మాజీ మంత్రి హరీశ్‌రావులు గోపీనాథ్ కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు.

**సీఎం, మంత్రుల నివాళి..**

గోపీనాథ్ పార్థివదేహాన్ని కార్యకర్తల సందర్శనార్థం మాదాపూర్‌లోని నివాసానికి తరలించారు. వివిధ పార్టీల నాయకులు, భారాస ఎమ్మెల్యేలు, కార్యకర్తలు ఆయన నివాసానికి చేరుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మాగంటి ఇంటికి చేరుకుని ఆయన భౌతికకాయానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. కుటుంబసభ్యులను ఓదార్చారు. తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి.. గోపీనాథ్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఏపీ మంత్రి నారా లోకేశ్, ఆయన సతీమణి బ్రాహ్మణి గోపీనాథ్ భౌతిక కాయానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. భాజపా ఎంపీలు లక్ష్మణ్, ఈటల రాజేందర్, ఎమ్మెల్సీ కవిత, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌ఛార్జి అజారుద్దీన్‌లు నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పార్థివదేహాన్ని భారాస అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాదాపూర్‌లోని నివాసంలో సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. ఆప్తుడిగా ఉన్న గోపీనాథ్ పార్థివదేహాన్ని చూడగానే కేసీఆర్ కళ్లు చెమర్చాయి. గోపీనాథ్ భార్యాబిడ్డలను ఓదార్చి ధైర్యం చెప్పారు. కుమారుడు వాత్సల్యనాథ్‌ను ఓదార్చారు. ఎంపీలు కె.ఆర్.సురేశ్‌రెడ్డి, దామోదర్‌రావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు సబితాఇంద్రారెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాధవరం కృష్ణారావు, పద్మారావుగౌడ్, కాలేరు వెంకటేశ్, కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు దాసోజు శ్రవణ్, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి పువ్వాడ అజయ్, మాజీ ఎంపీలు నామా నాగేశ్వరరావు, సంతోష్‌కుమార్, మాలోతు కవిత, పార్టీ నేతలు ఆశన్నగారి జీవన్‌రెడ్డి, మర్రి జనార్దన్‌రెడ్డి, శేరి సుభాష్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, రావుల చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్, శ్రీధర్‌రెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి, డాక్టర్ సంజయ్‌కుమార్‌లు శ్రద్ధాంజలి ఘటించారు.

**పార్టీకి తీరని లోటు: కేసీఆర్**

'గోపీనాథ్ ఎంతో కష్టపడి రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదిగిన వ్యక్తి. సౌమ్యుడిగా, ప్రజానేతగా పేరు తెచ్చుకున్నారు. ఎమ్మెల్యేగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ.. హైదరాబాద్ నగర సీనియర్ రాజకీయ నేతగా తనదైన స్థానాన్ని సంపాదించుకున్నారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటు. తనను కాపాడేందుకు వైద్యులు చేసిన కృషి, పార్టీ తరఫున చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడం దురదృష్టకరం'

అభిమానుల సందర్శన అనంతరం మాదాపూర్ నుంచి మహాప్రస్థానం వరకు అంతిమయాత్ర సాగింది. భారాస నేతలు, ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొన్నారు. కేటీఆర్, హరీశ్‌రావు పాడె మోయగా.. గోపీనాథ్ కుమారుడు వాత్సల్యనాథ్ తలకొరివి పెట్టారు. ప్రభుత్వ లాంఛనాలతో గోపీనాథ్ అంత్యక్రియలు నిర్వహించారు.

గోపీనాథ్ కుటుంబ స్వస్థలం ఏపీలోని కైకలూరు కాగా.. ఆయన హైదరాబాద్‌లోనే పుట్టి పెరిగారు. తెలంగాణ ఆవిర్భావం అనంతరం 2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరఫున జూబ్లీహిల్స్ నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందారు. 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో భారాస తరఫున పోటీ చేసి గెలిచారు. వరుసగా మూడుసార్లు గెలిచి హ్యాట్రిక్ కొట్టారు. సీనియర్ నేత మృతితో భారాసలో విషాదం నెలకొంది.

చంద్రబాబు సంతాపం గోపీనాథ్ మృతికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. 'గోపీనాథ్ రాజకీయ ప్రయాణం తెదేపాతో మొదలైంది. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగు యువత ప్రధాన కార్యదర్శిగా, హైదరాబాద్ అర్బన్ అధ్యక్షుడిగా పనిచేశారు. తొలిసారి తెదేపా నుంచే ఎమ్మెల్యేగా గెలుపొందారు' అని పేర్కొన్నారు.

**మాగంటి మృతి బాధాకరం: కిషన్‌రెడ్డి**

'మాగంటి మృతి చెందడం బాధాకరం. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా ప్రజల తలలో నాలుకలాగా మారారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా. ఆయన కుటుంబ సభ్యులు, అభిమానులకు సానుభూతి తెలియజేస్తున్నా'

# ఉన్నత విలువలకు చిరునామా దత్తాత్రేయ



ఈ కబురు,హైదరాబాద్: పదవి ఉన్నా లేకున్నా బండారు దత్తాత్రేయపై ఉన్న గౌరవం ఏ మాత్రం తగ్గదని, పార్టీలకు అతీతంగా అందరూ ఆయన్ను గౌరవిస్తారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శిల్పకళావేదికలో జరిగిన హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆటో బయోగ్రఫీ 'ప్రజలకథే నా ఆత్మకథ' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో సీఎం పాల్గొని మాట్లాడారు. రాజకీయాల్లో ఎన్నో ఒడిదొడుకులు చూసినా దత్తాత్రేయ ఎప్పుడూ వెనకడుగు వేయలేదన్నారు.''గౌలిగూడ గల్లి నుంచి హరియాణా గవర్నర్ వరకు ఎదిగారు. సాధారణ ప్రజలతో ఆయనకు మంచి అనుబంధం ఉంది. పేదలు చేసుకునే చిన్న చిన్న వేడుకల్లో ఆయన భాగం అయ్యేవారు. దత్తాత్రేయ, కిషన్‌రెడ్డి కుటుంబాలతో నాకు చాలా సన్నిహిత సంబంధాలున్నాయి. నా స్కూల్ చదువు భాజపాలో, కాలేజీ చదువు తెదేపాలో.. ఉద్యోగం రాహుల్ గాంధీ వద్ద చేస్తున్నా అని ఇటీవల ప్రధానికి చెప్పాను. నాకు ఉన్న సన్నిహిత సంబంధాలను ఎప్పుడు దాచుకోను. మంత్రివర్గ విస్తరణ ఉన్నా.. ఆ కార్యక్రమం అవ్వగానే దత్తాత్రేయ కోసం ఇక్కడికి వచ్చాను. ఆయన అజాత శత్రువు''''జాతీయ రాజకీయాల్లో వాజ్‌పేయీకి ఉన్న గౌరవం.. రాష్ట్రస్థాయిలో దత్తాత్రేయకు ఉంది. ఆయన నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమం తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి. ఆయన శైలి, విధానాల నుంచి కొత్తగా రాజకీయాల్లోకి వచ్చేవారు నేర్చుకోవాలి. జంటనగరాల్లో కష్టం వస్తే ప్రజలకు గుర్తుకు వచ్చే నాయకులు పీజేఆర్, దత్తాత్రేయ. తిరుపతి దర్శనాలు, రైల్వే రిజర్వేషన్ కోసం మాకు సిఫార్సు లేఖలు ఇచ్చేవారు. మా నిర్ణయాల్లో వారి స్ఫూర్తి ఉంటుంది''అని అన్నారు.మంత్రివర్గ సమావేశం ఇక్కడే పెట్టుకోవచ్చుపుస్తకావిష్కరణ కార్యక్రమంలో పలు రాష్ట్రాల గవర్నర్లు, తెలంగాణ మంత్రులు పాల్గొన్నారు. దీంతో కార్యక్రమానికి హాజరైన అతిథులను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి ఛలోక్తి విసిరారు. ఈ వేదిక గవర్నర్ల పరేడ్‌లా ఉందన్నారు. కాంగ్రెస్‌లో ఉన్న మంత్రివర్గం మొత్తం ఈ వేదికపైనే ఉందని, తాను మంత్రివర్గ సమావేశం ఇక్కడే పెట్టుకోవచ్చని సరదాగా వ్యాఖ్యానించారు.

# నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేప ప్రసాదం పంపిణీ ప్రారంభం



ఈ కబురు: ఎంతో కాలంగా సాంప్రదాయ పద్ధతిలో వస్తున్నా చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమం ఈ రోజు ప్రారంభం అయింది. ప్రతి సంవత్సరం మాదిరిగానే మృగశిర కార్తె సందర్భంగా హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో చేప ప్రసాదాన్ని ప్రజలకు అందజేశారు. ఆస్తమా, శ్వాస సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వేలాది మంది ఈ ప్రసాదం కోసం తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక, బీహార్, ఉత్తర ప్రదేశ్ వంటి ఇతర రాష్ట్రాల నుంచి తరలి వస్తున్నారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేసింది. జూన్ 8, 9 తేదీల్లో రెండు రోజుల పాటు ఈ చేప ప్రసాదాన్ని ప్రజలకు అందించనున్నారు.ఈ కార్యక్రమం కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 140 ప్రత్యేక బస్సులను సికింద్రాబాద్, కాచిగూడ, జేబీఎస్, ఎంజీబీఎస్, శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వంటి ప్రాంతాల నుంచి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు నడుపుతోంది. 42 క్యూ లైన్లు, దివ్యాంగులు, వృద్ధులు, మహిళల కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. టోకెన్ పంపిణీ జూన్ 7న ప్రారంభమైంది. అయితే తక్కువ కౌంటర్లు, వర్షం కారణంగా కొంత గందరగోళం నెలకొంది. స్వచ్ఛంద సంస్థలు భోజనం, తాగునీరు, వసతి సౌకర్యాలను అందిస్తున్నాయి. 1200 మంది పోలీసులతో బందోబస్తు, ఆరు వైద్య శిబిరాలు, రెండు 108 అంబులెన్సులు, అగ్నిమాపక యంత్రాలు సిద్ధంగా ఉన్నాయి. ఇప్పటికే వేలాది మంది నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో చేప ప్రసాదం కోసం క్యూ లైన్‌లలో వేచి ఉన్నారు.

నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేపప్రసాదం పంపిణీ
నగరంలోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేపప్రసాదం పంపిణీని మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ ప్రారంభించారు.

నగరంలోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేపప్రసాదం పంపిణీని మంత్రి పొన్నం ప్రభాకర్ , ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ ప్రారంభించారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బత్తిని కుటుంబం చేపప్రసాదం అందజేసింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల ప్రజలు, ఆస్తమాతో బాధపడుతున్న వారు ఇక్కడికి వచ్చారు.

13 కౌంటర్ల ద్వారా బత్తిని కుటుంబం చేపప్రసాదం పంపిణీ చేస్తోంది. ఇక్కడికి వచ్చిన వారి కోసం 42 క్యూలైన్లు ఏర్పాట్లు చేశారు. 2 రోజుల పాటు బత్తిని కుటుంబం పంపిణీ చేయనుంది. ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. 70 సీసీ కెమెరాలతో నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వి.హనుమంతరావు పంపిణీని పరిశీలించారు.

# తెలంగాణ బియ్యానికి బ్రాండింగ్



ఈ కబురు, హైదరాబాద్: రాష్ట్ర అవసరాలకు మించి సన్న వడ్లు వస్తుండటంతో మిగులు ధాన్యాన్ని మిల్లింగ్ చేయించి బియ్యాన్ని విక్రయించేందుకు పౌరసరఫరాల సంస్థ సిద్ధం అవుతోంది. సన్నబియ్యంలో బీపీటీ, ఆర్ఎన్ఆర్, జై శ్రీరాం రకాలకు మంచి డిమాండ్ ఉంటుంది. ఈ మూడు కేటగిరీలను పౌరసరఫరాల సంస్థ ప్రత్యేకంగా నిల్వ చేయించింది. తెలంగాణ బ్రాండ్ పేరుతో ప్యాక్ చేయించి ఓపెన్ మార్కెట్లో విక్రయించనున్నట్లు పౌరసరఫరాల సంస్థ వర్గాలు తెలిపాయి.

**వానాకాలంలో పండించిన వడ్లే**

వానాకాలం, యాసంగి సీజన్లలో భారీఎత్తున సన్నధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చింది. వానాకాలంతో పోలిస్తే యాసంగి పంటలో నూకలు అధికంగా వస్తాయి. ఈ నేపథ్యంలో వానాకాలం వడ్లతో వచ్చిన బియ్యాన్ని తెలంగాణ బ్రాండ్ పేరుతో విక్రయించనున్నట్లు పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ తెలిపారు.

**రేషన్ దుకాణాల్లోనూ బియ్యం విక్రయం**


రాష్ట్రంలో సూపర్‌మార్కెట్లు, కిరాణా దుకాణాలతో పాటు రేషన్ షాపుల్లోనూ ఈ బియ్యాన్ని విక్రయించనున్నట్లు సమాచారం. రేషన్‌షాపుల్లో ప్రస్తుతం ఆహార భద్రత కార్డు (తెల్లకార్డు) ఉన్నవారికి ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నారు. దారిద్ర్యరేఖకు ఎగువన ఉన్నవారికి ఏపీఎల్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. తెలంగాణ బ్రాండ్ బియ్యాన్ని ఏపీఎల్ కార్డుదారులు కొనుగోలు చేసేందుకు వీలుగా రేషన్ దుకాణాల్లో అందుబాటులో ఉంచనున్నట్లు తెలుస్తోంది.

ధరపై అధికారుల కసరత్తు

తెలంగాణ బ్రాండ్‌తో విక్రయించే బియ్యానికి ధర ఎంత నిర్ణయించాలన్న విషయంపై అధికారులు కసరత్తు ప్రారంభించారు. ఈ మేరకు ప్రస్తుతం మార్కెట్లో ఉన్న సన్నబియ్యం ధరలను పరిశీలిస్తున్నారు. ధాన్యాన్ని ఎఫ్‌సీఐకి ఇస్తే డబ్బులు రావడానికి కనీసం ఆరు నెలల నుంచి ఏడాది వరకు సమయం పడుతుందని.. అదే తెలంగాణ బ్రాండ్‌తో బియ్యాన్ని విక్రయిస్తే వెంటనే డబ్బులు

# 11 ఏళ్ల ఎన్డీయే పాలన..మహిళల అభివృద్ధిపై ప్రధాని ఆసక్తికర ట్వీట్

ఈ కబురు: భారత ప్రధాని నరేంద్ర మోడీ .. ఎన్డీయే ప్రభుత్వ 11 ఏళ్ల పాలన పై వరుసగా ట్వీట్లు చేస్తున్నారు. ఇందులో మొదటి రోజు పేద ప్రజలపై, రెండో రోజు రైతులపై ట్వీట్లు చేయగా.. తాజాగా ఈ రోజు 11 ఏళ్ల ఎన్డీయే పాలనలో దేశ మహిళల అభివృద్ధి పై ఆసక్తికరమైన ట్వీట్ చేశారు. అందులో ప్రధాని ఇలా రాసుకొచ్చారు. "గత 11 సంవత్సరాలుగా NDA ప్రభుత్వం మహిళల నేతృత్వంలోని అభివృద్ధిని పునర్ నిర్వచించింది. స్వచ్ఛ భారత్ ద్వారా గౌరవాన్ని నిర్ధారించడం నుంచి జన్ ధన్ ఖాతాల ద్వారా ఆర్థిక చేరిక వరకు వివిధ కార్యక్రమాలు, మన నారీ శక్తిని శక్తివంతం చేయడంపై దృష్టి సారించాయి. ఉజ్వల యోజన అనేక ఇళ్లకు పొగ లేని వంటశాలలను తీసుకువచ్చింది. ముద్రా రుణాలు లక్షలాది మంది మహిళా వ్యవస్థాపకులు తమ కలలను సాకారం చేసుకోవడానికి వీలు కల్పించాయి. PM ఆవాస్ యోజనలో మహిళల పేరుతో ఇళ్ళు కూడా అద్భుతమైన ప్రభావాన్ని చూపాయి. బేటీ బచావో బేటీ పఢావో ఆడపిల్లలను రక్షించడానికి ఒక జాతీయోద్యమాన్ని రగిలించింది. సైన్స్, విద్య, క్రీడలు, స్టార్టప్‌లు, సాయుధ దళాలతో సహా అన్ని రంగాల్లో, మహిళలు రాణిస్తూ..అనేక మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు." అని ప్రధాని రాసుకొచ్చారు.




# టీ కాంగ్రెస్ లో బుజ్జగింపుల పర్వం



**ఈ కబురు : తెలంగాణ కాంగ్రెస్ లో బుజ్జగింపుల పర్వం కొనసాగుతోంది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మంత్రి పదవి రాకపోవడంతో తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. మంత్రి పదవి ఇవ్వకపోతే ఎమ్మెల్యే స్థానానికి రాజీనామా చేస్తానని, రాహుల్ గాంధీకి లేఖ రాస్తానని ప్రకటించి, సాయంత్రం 5 గంటలకు ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. అయితే, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీఅధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ ఫోన్‌లో మాట్లాడి, ఆయనను బుజ్జగించే ప్రయత్నం చేశారు. దీంతో మల్‌రెడ్డి ప్రెస్ మీట్‌ను వాయిదా వేశారు.**

**మహేష్ కుమార్ గౌడ్, పొన్నం ప్రభాకర్ మల్‌రెడ్డి రంగారెడ్డి ఇంటికి వెళ్లి సమస్యను చర్చించి, పార్టీలో యూనిటీని కాపాడేందుకు కృషి చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్‌ల నుంచి ఎవరికీ మంత్రి పదవి రాకపోవడంతో, ఈ జిల్లాల ఎమ్మెల్యేలు కాంగ్రెస్ హైకమాండ్‌కు లేఖ రాసి, క్యాబినెట్‌లో ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఇరిగేషన్ మినిస్టర్ ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు మహేష్ కుమార్ గౌడ్ హైకమాండ్‌తో చర్చలు జరుపుతున్నారు.**

# ముగిసిన వేసవి సెలవులు




## బడిబాటకు విద్యార్థుల సన్నద్ధం
## బుక్ స్టోర్స్, స్టేషనరీస్‌లో తల్లిదండ్రుల హడావుడి
## నూతన ఉత్సాహంతో విద్యార్థులు, చిన్నారులు..
## పిల్లల స్కూల్ సమయాలకు షెడ్యూల్ ప్రిపరేషన్

ఈ కబురు: జూన్ తొలి వారంలోనే నగరంలోని ప్రముఖ బుక్ స్టోర్లు, స్టేషనరీ షాపులు విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో క్రిక్కిరిసిపోయాయి. నోటు బుక్స్, కవర్లు, బ్యాగులు, వాటర్ బాటిల్స్, లంచ్ బాక్స్‌లు, పెన్సిల్ బాక్స్‌లు ఇలా ఒక్కో ఐటెమ్ కోసం క్యూలో నిలబడే పరిస్థితి. కొన్ని స్టోర్ల వద్ద ప్రత్యేకంగా 'బ్యాక్ టు స్కూల్' ఆఫర్లు, కాంబో డీల్స్ అందించడంతో కొనుగోలుదారుల ఉత్సాహం మరింత పెరిగింది.

**కొత్త ఆశలు, పాత అలసటలు..**

చదువు అంటే కొత్త ఆవిష్కరణలకు నాంది. స్కూల్ అంటే కేవలం పుస్తకాలే కాదు – స్నేహితులు, ఆటలు, అసైన్‌మెంట్లు, టీచర్ల పనిష్మెంట్లు అన్నీ కలిపే ఒక ప్రత్యేక అనుభవం. కొంతమంది విద్యార్థులు 'ఈసారి నాకు ఫస్ట్ ర్యాంక్ రావాలనుకుంటున్నా' అనే ఉత్సాహంతో స్కూల్ బ్యాగ్ సిద్ధం చేస్తుంటే, మరికొందరు 'ఇంకా సెలవులు కావాలి' అనే భావనలో ఉన్నారు. తల్లిదండ్రులకైతే రోజువారి జీవనశైలిలో మరోసారి క్రమపద్ధతిలోకి రావాల్సిన అవసరం ఏర్పడింది.

**టైమ్ టేబుల్స్, టిఫిన్ బాక్స్‌లు..**

వేసవి సెలవుల్లో రాత్రివేళల ఫిలింలు, ఉదయపు ఆలస్యమైన నిద్రలు ఇప్పుడు మళ్లీ అలారం ధ్వనితో ముగిసిపోతున్నాయి. తల్లిదండ్రులు ఇప్పుడు మళ్లీ ఉదయం 6 గంటలకే లేచి టిఫిన్లు తయారు చేయాల్సి వస్తోంది. సిటీ ట్రాఫిక్ మళ్లీ స్కూల్ బస్సులతో రద్దీగా మారింది. వర్క్ ఫ్రం హోం చేస్తున్నవారైతే ట్రాఫిక్ టైంకు తగ్గట్టుగా తమ పని సమయాన్ని మార్చుకుంటున్నారు.

**మరో శిక్షణ ప్రయాణం..**

పిల్లల జీవితాల్లో పాఠశాలలు శారీరక, మానసిక అభివృద్ధికి ముఖ్యపాత్ర పోషిస్తాయి. సెలవుల్లో అనుచితమైన స్క్రీన్ టైమ్ తగ్గించుకొని, మళ్లీ పఠనంలో, ఆటల్లో భాగస్వామ్యం కావడం పిల్లల ఆరోగ్యానికి మంచిది. తల్లిదండ్రులు ఇప్పుడు ఆరోగ్యకరమైన ఆహారం, సమయపాలనపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు.

# బలోచ్ గుండెల్లో.. పాక్ 'నిర్బంధ' పిడుగు

**బలోచ్ గుండెల్లో.. పాక్ 'నిర్బంధ' పిడుగు**
**బలోచిస్థాన్ పౌరులే లక్ష్యంగా ఇటీవల తీసుకువచ్చిన ఓ చట్టం వివాదాస్పదంగా మారుతోంది.**

ఈ కబురు: బలోచిస్థాన్ వేర్పాటువాద ఉద్యమాన్ని అణచివేసేందుకు పాక్ ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇటీవల తీసుకువచ్చిన ఓ చట్టం వివాదాస్పదంగా మారుతోంది. బలోచిస్థాన్ అసెంబ్లీ ఆమోదం తెలిపిన ఉగ్రవాద వ్యతిరేక (సవరణ) చట్టం 2025పై స్థానిక పౌరులతో పాటు మానవహక్కుల సంఘాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. బలోచ్ పౌరులే లక్ష్యంగా తీసుకువచ్చిన ఈ చట్టం ప్రకారం.. ఎటువంటి ఆరోపణలు, కేసులు లేకున్నా అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరుపరచకుండానే 90 రోజుల వరకు నిర్బంధించే అధికారం పాక్ సైన్యం లేదా నిఘా సంస్థలకు ఉంటుంది. కోర్టుల నుంచి ముందస్తు అనుమతులు లేకున్నా సోదాల నిర్వహణ, స్వాధీనం, నిర్బంధించేందుకు అవసరమైన ఆదేశాలను ఇచ్చేందుకు పోలీసులు, నిఘా సంస్థలతో కూడిన సంయుక్త దర్యాప్తు సంస్థలకు అధికారం కల్పించారు. కేవలం 'అనుమానాస్పదం' ఆధారంగానే అరెస్టులు చేసే వీలు కల్పించడంపై పౌర సమాజం నుంచి తీవ్రస్థాయిలో వ్యతిరేకత వస్తోంది.

ఈ చట్టం ద్వారా పౌరులకు న్యాయరక్షణ లేకుండా పోతుందని, గతంలో నీడచాటున జరిగే ఇటువంటి చర్యలను ప్రస్తుతం చట్టబద్ధం చేశారని న్యాయనిపుణులు, మానవ హక్కుల సంఘాలు హెచ్చరిస్తున్నాయి. ఈ చర్యలు అంతర్జాతీయ చట్టాలతో పాటు పాక్ రాజ్యాంగ రక్షణను ఉల్లంఘించడమేనని స్థానిక మానవ హక్కుల సంఘం హెచ్ఆర్‌సీపీతోపాటు ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్, హ్యూమన్‌రైట్స్ వాచ్, ఐసీసీపీఆర్ వంటి అంతర్జాతీయ హక్కుల సంఘాలు పేర్కొన్నాయి.

నిర్బంధాలు, అదృశ్య ఘటనలు అనేవి బలోచిస్థాన్‌ను ఏళ్లుగా వెంటాడుతున్నాయి. కనిపించకుండా పోయిన తమవారి కోసం అనేక కుటుంబాలు ఏళ్లుగా వెతుకుతూనే ఉన్నాయి. అయితే, ఈ అదృశ్య ఘటనల వెనక ప్రభుత్వమే ఉందనే ఆరోపణలున్నాయి. ఈ క్రమంలోనే ప్రభుత్వం కొత్త చట్టం తీసుకురావడం బలోచ్ పౌరుల్లో మరింత భయాందోళనలు రేకెత్తిస్తోంది. ఈ పరిణామాలపై మానవ హక్కుల సంస్థ బలోచ్ యక్జేతీ కమిటీ (బీవైసీ) స్పందిస్తూ.. ఈ చట్టంలోని నిబంధనలు వ్యక్తిగత స్వేచ్ఛ, ఏకపక్ష నిర్బంధం నుంచి రక్షణను ఉల్లంఘిస్తోందని మండిపడింది.



# లాస్ ఏంజెలెస్‌లో ఉద్రిక్తతలు.. నిరసనకారులకు ట్రంప్ హెచ్చరికలు

ఈ కబురు: అక్రమ వలసదారుల ఏరివేత నేపథ్యంలో ఫెడరల్ అధికారులు లాస్ ఏంజెలెస్ లో చేపట్టిన ఆకస్మిక తనిఖీలు తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసిన సంగతి తెలిసిందే. తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిరసనకారులను తీవ్రంగా హెచ్చరించారు.ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికగా ఒకపోస్టు పెట్టారు. అందులో 'కాలిఫోర్నియా గవర్నర్ గావిన్ న్యూసమ్, లాస్ ఏంజెలెస్ మేయర్ కరెన్ బాస్ తమ బాధ్యతలను నిర్వర్తించలేరు. ఈ విషయం అందరికీ తెలుసు. అప్పుడు ఫెడరల్ ప్రభుత్వం జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరిస్తుంది. ఆందోళనకారులు, దోపిడీదారుల సమస్య వలే పరిష్కరిస్తాం' అని అధ్యక్షుడు రాసుకొచ్చారు. లాస్ ఏంజెలెస్ ఘటనను వైట్‌హౌస్ డిప్యూటీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ స్టీఫెన్ మిల్లర్ తీవ్రంగా ఖండించారు. ఇవి యూఎస్ చట్టాలకు, సార్వభౌమాధికారానికి వ్యతిరేకంగా జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వం పెద్ద సంఖ్యలో అక్రమ వలసదారులను బహిష్కరిస్తుందని ఉద్ఘాటించారు. కాగా.. రెండోరోజు కూడా ఆందోళనలు కొనసాగాయి. లాస్ ఏంజెలెస్‌లో మొత్తం 44 మంది అక్రమ వలసదారులతో సహా తమను అడ్డుకోవడానికి ప్రయత్నించిన మరో వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఫెడరల్ అధికారులు తెలిపారు. ఈ క్రమంలోనే అక్కడ నిరసనలు చెలరేగాయి. వందలమంది ఆందోళనకారులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా రోడ్లపైకి రావడంతో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. దీంతో పోలీసులు రంగంలోకి దిగి లాఠీఛార్జి, టియర్ గ్యాస్ ప్రయోగించి వారిని చెదరగొట్టారు. సర్వీస్ ఎంప్లాయిస్ ఇంటర్నేషనల్ యూనియన్ కాలిఫోర్నియా అధ్యక్షుడు డేవిడ్ హుయెర్టాను కూడా అధికారులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఆందోళనకారులు ఫెడరల్ భవనం వెలుపలకు చేరుకొని ఆయనను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వారిని అడ్డుకునేందుకు ఫెడరల్ అధికారులు పెప్పర్ స్ప్రేను ప్రయోగించినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. అక్రమ వలసదారులను దేశం నుంచి పంపడానికి అమెరికా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగానే వారిని అరెస్ట్ చేసినట్లు అధికారులు స్పష్టం చేశారు.



# తెలంగాణలో విచిత్ర వాతావరణ పరిస్థితి

ఈ కబురు : తెలంగాణ లో విచిత్ర వాతావరణ పరిస్థితి నెలకొన్నాయి. కొన్ని జిల్లాల్లో ఎండలు మండిపోతుండగా.. మరికొన్ని జిల్లాల్లో జోరున వానలు కురుస్తున్నాయి. నైరుతి ఋతుపవనాల కాలం మొదలైనప్పటికీ.. ఇంకా పలు చోట్ల 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. మరోవైపు నల్గొండ, రంగారెడ్డి, యాదాద్రి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో ఓ మోస్తరు వర్షం కురవనుంది. కాగా రేపు కూడా రాష్ట్రంలో ఇదే వాతావరణం కొనసాగనుందని హైదరాబాద్ వాతావరణశాఖపేర్కొంది.






# గూగుల్ నెక్ట్స్ సీఈఓ ఎవరు.. సుందర్ పిచాయ్ సమాధానమిదే!

గూగుల్ భవిష్యత్ నాయకత్వంలో ఏఐ శక్తివంతమైన సహాయకుడిగా పనిచేస్తుందని ఆ సంస్థ సీఈవో సుందర్ పిచాయ్ అన్నారు.
సాంకేతిక ప్రపంచంలో కృత్రిమ మేధ హవా కొనసాగుతున్న వేళ.. గూగుల్ భవిష్యత్ నాయకత్వంలో ఏఐ కీలక పాత్ర పోషించనుందని కంపెనీ సీఈవో సుందర్ పిచాయ్ అన్నారు. శాన్‌ఫ్రాన్సిస్కోలో జరిగిన బ్లూమ్‌బర్గ్ టెక్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఆయన కంపెనీలో నియామకాలు, భవిష్యత్తులో ఏఐ పాత్ర వంటి విషయాల గురించి ప్రస్తావించారు. తన తర్వాత గూగుల్ నాయకత్వంపై ప్రశ్నించగా.. ''ఎవరు నాయకత్వం వహించినా, వారికి ఏఐ ఒక అసాధారణ సహాయకుడిగా ఉంటుంది'' అని పిచాయ్ సమాధానమిచ్చారు. కృత్రిమ మేధ ఉద్యోగాలను తొలగిస్తుందనే భయాల నడుమ ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అయితే ఆ ఆందోళనలు తొలగించే ప్రయత్నం చేస్తూ.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మానవ ఉత్పాదకతను పెంచే సాధనంగా చూడాలని.. భయపడాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఏఐ విభాగంలో పెట్టుబడులు పెంచుతున్నప్పటికీ మానవ ప్రతిభ కీలకమని పిచాయ్ స్పష్టం చేశారు. 2026లోనూ ఇంజనీర్ల నియామకాన్ని కొనసాగిస్తామన్నారు. కృత్రిమ మేధ వల్ల ఇంజనీర్ల ఉత్పాదకత గణనీయంగా పెరుగుతుందని.. సాధారణ పనుల నుంచి వారు విముక్తి పొందుతారన్నారు. అయితే మైక్రోసాఫ్ట్ వంటి సాంకేతిక దిగ్గజాలు ఈ ఏడాది పెద్ద సంఖ్యలో ఉద్యోగులను తొలగించాయి. తమ కార్యకలాపాల్లో కృత్రిమమేధ వినియోగాన్ని పెంచే దిశగా తీసుకున్న నిర్ణయంలో భాగంగా ఈ లేఆఫ్‌ను ప్రకటించాయి. గూగుల్ కూడా గత కొన్నేళ్లలో ఉద్యోగుల తొలగింపులను చేపట్టిన సంగతి తెలిసిందే.




# టాటా కారు ఓనర్లకు గుడ్‌న్యూస్..

**ముంబై:** ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటర్స్ తమ కస్టమర్ల కోసం దేశవ్యాప్తంగా మాన్సూన్ చెకప్ క్యాంప్‌ను నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది. జూన్ 6న ప్రారంభమైన ఈ క్యాంపులు 20వ తారీఖు వరకు కొనసాగుతాయని వివరించింది. 500 నగరాల్లో 1,090 ఆథరైజ్డ్ వర్క్‌షాప్‌లలో ఈ సర్వీసులు అందుబాటులో ఉంటాయని కంపెనీ పేర్కొంది.
ఈ క్యాంపులో భాగంగా వాహనంలోని ముప్పై కీలక పాయింట్లను పరీక్షించే సమగ్ర హెల్త్ చెకప్ సేవలు పొందవచ్చని వివరించింది. కార్ టాప్ వాష్, ఒరిజినల్ స్పేర్ పార్టులు, ఇంజిన్ ఆయిల్, యాక్సెసరీలు, లేబర్ చార్జీలపై ప్రత్యేక డిస్కౌంట్లు పొందవచ్చని టాటా మోటార్స్ తెలిపింది.టాటా మోటార్స్ ఇండియా దేశంలో కర్వ్, టియాగో, టిగోర్, పంచ్, నెక్సాన్, హారియర్, సఫారీ, ఇటీవల లాంచ్ చేసిన టాటా ఆల్ట్రోజ్ ఫేస్ లిఫ్ట్ తో సహా ఏడు ఐసీఈ కార్లను అందిస్తోంది. అలాగే కర్వ్.ఈవీ, నెక్సాన్.ఈవీ, పంచ్.ఈవీ, టియాగో.ఈవీ, టిగోర్.ఈవీ, ఇటీవల లాంచ్ చేసిన టాటా హారియర్.ఈవీ వంటి ఆరు ఎలక్ట్రిక్ వాహనాలు కూడా బ్రాండ్ జాబితాలో ఉన్నాయి.



# ఇకామర్స్ సంస్థలూ.. తప్పుడు ప్రకటనలను నియంత్రించండి

**వినియోగదార్లను తప్పదోవ పట్టించేలా తమ వెబ్‌సైట్‌ల్లో ఏమైనా ప్రకటనలు ఉంటే వాటిని గుర్తించి, తొలగించేందుకు స్వీయ ఆడిట్‌ను నిర్వహించుకోవాలని ఇ-కామర్స్ సంస్థలకు సెంట్రల్ కన్జూమర్ ప్రొటెక్షన్ అథారిటీ (సీసీపీఏ) ఆదేశించింది.**

**స్వీయ ఆడిట్‌ను నిర్వహించుకోండి: సీసీపీఏ**

**ఢిల్లీ:** వినియోగదార్లను తప్పుదోవ పట్టించేలా తమ వెబ్‌సైట్‌ల్లో ఏమైనా ప్రకటనలు ఉంటే వాటిని గుర్తించి, తొలగించేందుకు స్వీయ ఆడిట్‌ను నిర్వహించుకోవాలని ఇకామర్స్ సంస్థలకు సెంట్రల్ కన్జూమర్ ప్రొటెక్షన్ అథారిటీ (సీసీపీఏ) ఆదేశించింది. తమ సూచనలు అందిన రోజు నుంచి మూడు నెలల్లోగా ఈ ప్రక్రియను అమలు చేయాలని తెలిపింది. ఈ చర్యల వల్ల ఇకామర్స్ సంస్థలపై వినియోగదార్లలో విశ్వాసం మరింత బలపడుతుందని తెలిపింది. అనైతిక వాణిజ్య మార్గాల పాటింపు లేదా వినియోగదార్ల ఎంపిక నిర్ణయాన్ని ప్రభావం చూపించే విధానాలకు తమ ప్లాట్‌ఫామ్‌లు వేదికగా ఉన్నాయా? అనే విషయాన్ని కూడా ఇకామర్స్ సంస్థలు తప్పక పరిశీలించుకోవాలని వాణిజ్య వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది.

ఇప్పటికే నోటీసులు: కొనుగోలుదార్లను త్వరపడమని చెబుతూ చేసే తప్పుడు ప్రకటనలు, ముందస్తు సమాచారం లేకుండా చెల్లింపుల సమయంలో అదనంగా వేసే ఛార్జీలు, ఎలాగైనా వినియోగదార్లు సబ్‌స్క్రిప్షన్ తీసుకునేలా చేసే యత్నాలు, వినియోగదార్ల నిర్ణయంపై ప్రభావం చూపించే ప్రకటనలు వంటి డార్క్ ప్యాటర్న్స్ నియంత్రణకు సంబంధించిన మార్గదర్శకాలను ఉల్లంఘించాయని కొన్ని ఇకామర్స్ సంస్థలు ఇప్పటికే సీసీపీఏ నోటీసులు జారీ చేసింది. అయితే ఆ కంపెనీల పేర్లను సీసీపీఏ వెల్లడించలేదు.

# డబ్బులు ఊరికే రావు:
## ఐపీవోకి వస్తున్న లలితా జ్యువెలరీ





తమిళనాడుకు చెందిన ప్రముఖ జువెలరీ రిటైలర్ లలితా జ్యువెలరీ మార్ట్ క్యాపిటల్ మార్కెట్లలోకి అడుగు పెడుతోంది. ఐపీవో ద్వారా నిధుల సమీకరణకు వస్తోంది. ఈమేరకు సెబీకి ప్రాథమిక పత్రాలు సమర్పించింది. ఈ ఐపీవోలో భాగంగా ఫ్రెష్ ఈక్విటీ షేర్ల కింద రూ.1,200 కోట్ల విలువైన షేర్లను, ఆఫర్ ఫర్ సేల్ కింద రూ.500 కోట్ల విలువైన షేర్లను ప్రమోటర్ కిరణ్ కుమార్ జైన్ జారీ చేయనున్నారు. 1985లో ఏర్పాటైన లలితా జ్యువెల్లరీ తాజా ఇష్యూ ద్వారా వచ్చే రూ.1,014.5 కోట్లను భారత్ లో 12 కొత్త స్టోర్ల ఏర్పాటుకు, మిగిలిన మొత్తాన్ని సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించాలని యోచిస్తోంది. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలోని 46 నగరాల్లోని 56 స్టోర్ల ద్వారా ఆభరణాల ఉత్పత్తులను ఈ సంస్థ విక్రయిస్తోంది. లలితా జ్యువెల్లరీ 2024 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో రూ.359.8 కోట్ల లాభాన్ని ఆర్జించింది. అలాగే ఆదాయం 26 శాతం పెరిగి రూ.16,788 కోట్లకు చేరింది. 2024 డిసెంబర్‌తో ముగిసిన తొమ్మిది నెలల కాలానికి రూ.262.3 కోట్ల లాభం, రూ.12,594.7 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది. లలితా జ్యువెలరీ మార్ట్ ఐపీఓకు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్ గా ఆనంద్ రాఠీ అడ్వైజర్స్, ఎక్విరస్ క్యాపిటల్‌ను నియమించారు.

# అదానీ వార్షిక వేతనం రూ.10.41 కోట్లు.. సొంత ఎగ్జిక్యూటివ్‌ల కంటే తక్కువ!



అదానీ వార్షిక వేతనం తనతోటి పారిశ్రామికవేత్తలు.. సొంత కంపెనీల్లో పనిచేసే కీలక సిబ్బంది కంటే తక్కువని తెలుస్తోంది. దేశంలోని అత్యంత సంపన్నుల్లో రెండో స్థానంలో ఉన్న అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ 202425 ఆర్థిక సంవత్సరంలో రూ.10.41 కోట్ల వేతనం అందుకున్నారు. అయితే, దేశంలోని తోటి పారిశ్రామికవేత్తలు, తన గ్రూప్ కంపెనీల్లో పని చేస్తున్న కొంత మంది ఎగ్జిక్యూటివ్‌ల కంటే తక్కువ కావడం గమనార్హం. ఓడరేవులు, ఇంధన రంగాల్లో విస్తరించిన తొమ్మిది లిస్టెడ్ కంపెనీల్లో కేవలం రెండింటి నుంచి మాత్రమే ఆయన వేతనం తీసుకున్నారు. 202324లో రూ.9.26 కోట్లుగా ఉన్న ఈ మొత్తం 202425లో 12 శాతం పెరిగింది. గ్రూప్‌లో ప్రధాన సంస్థ అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ నుంచి 202425 ఆర్థిక సంవత్సరంలో రూ.2.26 కోట్లు అందుకున్నారు. ఇతర అలవెన్సులు, ప్రయోజనాల రూపంలో మరో రూ.28 లక్షలు ఆయనకు లభించాయి. దీంతో ఆయన మొత్తం రూ.2.54 కోట్లు తీసుకున్నాయి. ఇది అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో తీసుకున్న రూ.2.46 కోట్ల కంటే కొంచెం ఎక్కువ. మరో కంపెనీ అదానీ పోర్ట్స్ అండ్ స్పెషనల్ ఎకనమిక్ జోన్ నుంచి రూ.1.8 కోట్ల వేతనం, రూ.6.07 కోట్ల కమిషన్ (లాభాల్లో వాటా) తో కలిపి రూ.7.87 కోట్లు అందుకున్నారు. అంతకు ముందు ఏడాది ఈ మొత్తం రూ.6.8 కోట్లుగా ఉంది.
దేశంలోనే అత్యంత సంపన్నుడైన ముకేశ్ అంబానీ వార్షిక వేతనం రూ.15కోట్లుగా ఉండేది. అయితే, కొవిడ్ తర్వాత ఆయన వేతనాన్ని తీసుకోవడం లేదు. ఇక భారతీ ఎంటర్‌ప్రైజెస్ అధినేత సునీత్ మిత్తల్ (202324లో రూ.32.27 కోట్లు), రాజీవ్ బజాజ్ (రూ.53.75 కోట్లు), పవన్ ముంజాల్ (రూ.109 కోట్లు), ఎల్అండ్‌టీ ఛైర్మన్ ఎస్.ఎన్. సుబ్రమణ్యం (76.25 కోట్లు), ఇన్ఫోసిస్ సీఈవో సలీల్ పరేఖ్ (రూ.80.62కోట్లు) వేతనాలు అదానీ కంటే అధికంగా ఉన్నాయి.
అదానీ గ్రూప్‌లోని కొందరు ఎగ్జిక్యూటివ్‌ల జీతాలు కూడా గౌతమ్ కంటే ఎక్కువ. ఏఈఎల్ సీఈఓ వినయ్ ప్రకాశ్ రూ.69.34 కోట్లు, అదానీ గ్రీన్ ఎనర్జీ సీఈఓ వినీత్ ఎస్.జైన్ రూ. 11.23 కోట్లు అందుకున్నారు. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్ ఇండెక్స్ ప్రకారం.. అదానీ సంపద విలువ 82.5 బిలియన్ డాలర్లు. హిండెన్‌బర్గ్ నివేదిక వల్ల ఆయన ఆస్తుల విలువ సుమారు 150 బిలియన్ డాలర్ల మేరకు తగ్గింది. అయినప్పటికీ గతేడాదిలో రెండు సార్లు ఆసియా అత్యంత ధనవంతుడిగా నిలిచారు. ఇక.. ప్రపంచంలోని సంపన్నుల జాబితాలో ముకేశ్ అంబానీ 104 బిలియన్ డాలర్ల సంపదతో 17వ స్థానంలో, అదానీ 20వ స్థానంలో ఉన్నారు.





# అఖిల్ రిసెప్షన్.. మహేశ్ బాబు, సూర్య సందడి

అక్కినేని అఖిల్.. రెండు రోజుల క్రితం పెళ్లి చేసుకున్నాడు. నాగార్జున ఇంటిలోనే ఈ వివాహం జరిగింది. కుటుంబ సభ్యులు, అతికొద్ది మంది సన్నిహితులు మాత్రమే ఈ వేడుకకు హాజరయ్యారు. అందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు వైరలయ్యాయి. తాజాగా ఆదివారం అన్నపూర్ణ స్టూడియోస్‌లో వివాహ రిసెప్షన్ జరిగింది. దీనికి పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు.

నాగార్జున పెద్ద కొడుకు నాగచైతన్య గతేడాది డిసెంబరులో శోభితని పెళ్లి చేసుకున్నాడు. ఇది అన్నపూర్ణ స్టూడియోస్‌లోనే జరిగింది. ఇప్పుడు అఖిల్ వివాహ నాగ్ ఇంట్లో జరగ్గా.. రిసెప్షన్ అక్కినేని ఫ్యామిలీకి చెందిన అన్నపూర్ణ స్టూడియోస్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు మహేశ్ బాబు కుటుంబంతో సహా హాజరయ్యాడు. హీరో సూర్యతో పాటు దర్శకుడు వెంకీ అట్లూరి హాజరయ్యారు. వీళ్లతో పాటు పలువురు సినీ సెలబ్రిటీలు కూడా సందడి చేశారు.

నాగ్ చిన్న కొడుకు అఖిల్‌కి గతంలోనే శ్రియా భూపాల్ అనే అమ్మాయితో నిశ్చితార్థం జరిగింది కానీ అది పెళ్లి వరకు వెళ్లలేదు. తర్వాత కొన్నాళ్లకు జైనబ్‌తో ప్రేమలో పడ్డట్లు తెలుస్తోంది. అయితే తన బంధాన్ని రహస్యంగా ఉంచాడు. గతేడాది నవంబరులో ఆమెతో ఎంగేజ్‌మెంట్ జరిగిన విషయాన్ని బయటపెట్టాడు. రీసెంట్‌గా పెళ్లి చేసుకుని కొత్త జీవితంలోకి అడుగుపెట్టాడు. ఇప్పుడు రిసెప్షన్ ఏర్పాటు చేశారు.








# మాఫియా డాన్‌గా ప్రభాస్!

ప్రభాస్ మాఫియా డాన్‌పాత్రలో కనిపించనున్నారా? అంటే... వార్తల్లో ఉన్న ప్రకారం 'స్పిరిట్' సినిమాలో ఈపాత్రలో కనిపిస్తారట. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా 'స్పిరిట్' చిత్రం రూపొందనున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో ప్రభాస్ పవర్‌ఫుల్ పోలీసాఫీసర్‌పాత్రలో కనిపించనున్నారు. కాగా ఈ చిత్రకథలో ఫ్లాష్‌బ్యాక్ ఉందట. ఈ ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ మాఫియా నేపథ్యంలో ఉంటుందని, ఆ సన్నివేశాల్లో ప్రభాస్ మాఫియా డాన్‌లా కనిపిస్తారని సమాచారం.

ఈ విషయంపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇదిలా ఉంటే... 'స్పిరిట్'లో ప్రభాస్ క్యారెక్టర్‌లో త్రీ షేడ్స్ ఉంటాయట. వాటిలో ఒకటిపోలీసాఫీసర్ క్యారెక్టర్ అని, మరొకటి మాఫియా డాన్ అని భోగట్టా. మరి... ఇంకోపాత్ర ఏంటనేది తెలియాల్సి ఉంది. అసలు ఈ చిత్రంలో ప్రభాస్‌పాత్రలో త్రీ షేడ్స్ ఉంటాయా? అనే విషయంపై కూడా స్పష్టత రావాల్సి ఉంది. త్రిప్తి డిమ్రి ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటించనున్న విషయం తెలిసిందే. త్వరలో ఈ చిత్రం షూటింగ్ ఆరంభం కానుంది.

# ప్రపంచవ్యాప్తంగా తగ్గినా.. తెలుగు ఇండస్ట్రీ మెరుగ్గానే ఉంది: రానా



టాలీవుడ్ హీరో రానా ప్రస్తుతం రానా నాయుడు వెబ్ సిరీస్ సీజన్-2తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. గతంలో వచ్చిన సీజన్‌కు అద్భుతమైన స్పందన రావడంతో సీజన్-2 తెరకెక్కించారు. ఈ సూపర్ హిట్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలోనే ప్రమోషన్లలో భాగంగా వరుస ఇంటర్వ్యూలకు హాజరవుతున్నారు. ఈ సందర్భంగా హీరో రానా ఆసక్తికర కామెంట్స్ చేశారు. థియేటర్లు తగ్గుతున్న కాలంలోనూ తెలుగు చిత్ర పరిశ్రమ మరింత అభివృద్ధి చెందుతోందని అన్నారు. తెలుగు ఇండస్ట్రీలో వచ్చిన బాహుబలి, పుష్ప , ఆర్ఆర్ఆర్ లాంటి సినిమాలు గ్లోబల్ స్థాయిలో గుర్తింపు తెచ్చాయన్నారు.

రానా మాట్లాడుతూ..'ప్రపంచవ్యాప్తంగా ఏదో ఒక విధంగా థియేటర్లు తగ్గుతున్నాయి. ఏడేమినిదేళ్ల క్రితం ఉన్న థియేటర్ల సంఖ్య ఇప్పుడు మూడు రెట్లు తగ్గిపోయాయి. దీనికి కారణం వినోదం అందించేందుకు చాలా ఎక్కువ మాధ్యమాలు ఉన్నాయి. వాటిలో ఓటీటీ, యూట్యూబ్, మీ మొబైల్ ఫోన్ కూడా భాగమైంది. అయితే ప్రస్తుతం సినీ పరిశ్రమలో సవాళ్లు ఉన్నప్పటికీ సినిమా ఎల్లప్పుడూ కొత్తదనాన్ని కనిపెడుతూనే ఉంది. ఇటీవల రిలీజైన కోర్ట్ మూవీ చిన్న సినిమా అయినా థియేటర్ల వద్ద సూపర్ హిట్‌గా నిలిచింది. గతంలో ఇలాంటి పరిస్థితి ఉండేది కాదు. ఇలాంటి రోజుల్లో కూడా కోర్ట్ మూవీ కథ బాక్సాఫీస్ వద్ద వర్కవుట్ అయింది. ప్రస్తుతం తెలుగు సినీ పరిశ్రమం ఇతర వాటితో పోలిస్తే మెరుగ్గా రాణిస్తోంది. ముఖ్యంగా ఆంధ్ర, తెలంగాణలో సినిమా షూటింగ్‌లకు అయ్యే ఖర్చు ముంబయి, ఢిల్లీతో పోలిస్తే చాలా తక్కువగానే ఉంటోంది. అది కూడా ఒక అడ్వాంటేజ్.' అని అన్నారు. ముఖ్యంగా సినిమా పరిశ్రమలలో బంధుప్రీతి గురించి మాట్లాడుతూ.. ఏదేమైనా చివరికి మీరు కెమెరా ముందు నిలబడాలి, నటించాలి కదా' అని తెలిపారు.

# ఆ.. డిస్కషన్స్ రావు



**స్టార్ హీరోయిన్‌గా మామూలు వెలుగు వెలగలేదు కాజల్ అగర్వాల్. పెళ్ళయిన తర్వాత కెరీర్ ముగింపుకి వచ్చినట్లే అని అనుకున్న వాళ్ల నోరు మూయించేలా మళ్లీ తెరపైకి రాబోతోంది.**

- ఈ ఏడాది కాజల్ అగర్వాల్‌కి ఓ రకంగా స్పెషల్ ఇయర్. జూన్ 19న 40వ సంవత్సరంలోకి అడుగు పెట్టబో తోంది.
- 2020లో పెళ్ళయిన తర్వాత 'భగవంత్ కేసరి'లో బాల కృష్ణతో కలిసి నటించింది. 'ఆచార్య'లో చిరంజీవితో కలిసి నటించే చాన్స్ వచ్చినా, మొదట్లోనే ఆ క్యారెక్టర్‌ని స్క్రిప్టులో నుంచి తీసేశారు. చిత్రీకరించిన సీన్స్, సాంగ్ కూడా డిలీట్ చేసేశారు.
- హీరోయిన్ ఓరియెంటెడ్ జోనర్ సినిమా ట్రై చేసి, 'సత్య భామ'తో మంచి రిజల్ట్స్ అందుకోలేకపోయింది.
- సల్మాన్ ఖాన్ 'సికిందర్' సినిమా డిజాస్టర్ అనే మాట అటుంచి, అసలు ఏ మాత్రం ప్రాధాన్యం లేని క్యారెక్టర్ చేసి, అందరిని షాక్‌కి గురి చేసింది కాజల్ అగర్వాల్.
- ఇటువంటి దశలో - కాజల్‌కి అద్భుతమైన అవకాశం వచ్చింది. విష్ణు మంచు నటిస్తున్న 'కన్నప్ప' సినిమాలో పార్వతీదేవిగా నటిస్తోంది. కాజల్‌కి ఇది మొదటి పౌరాణిక పాత్ర.
- కాజల్ అగర్వాల్ పార్వతీదేవి గెటప్ చూసే, మండోదరి పాత్ర ఆఫర్ వచ్చింది. సాయి పల్లవి, రణ్‌బీర్ కపూర్ - సీతారాములుగా నటిస్తున్న 'రామాయణం' సినిమాలో యశ్ రావణాసురుడిగా నటిస్తున్న సంగతి తెలిసిందే. అతని సరసన మండోదరిగా కాజల్ అగర్వాల్ నటించ బోతోందని సమాచారం.
- విష్ణు మంచుకి ట్విన్ సిస్టర్‌గా 'మోసగాళ్ళు' సినిమాలో నటించింది కాజల్ అగర్వాల్. ఆ పరిచయం కారణంగా నే పార్వతీదేవి పాత్ర వచ్చింది.
- అక్షయ్ కుమార్ శివుడు క్యారెక్టర్ చేస్తున్నాడనే సంగతి తెలిసిందే! కొన్నేళ్ళ ముందు అక్షయ్ కుమార్ కాంబినేష న్‌లో 'స్పెషల్ ఛబ్బీస్' సినిమాలో చేసింది కాజల్ అగర్వాల్ .
- వ్యక్తిగత విషయాలకొస్తే, భర్త గౌతమ్ ఇంటీరియర్ డెకా ర్స్‌కి సంబంధించిన ఇ కామర్స్ బిజినెస్ చేస్తుంటాడు. భర్త ఆదాయం కన్నా- కాజల్ అగర్వాల్ ఆస్తి పాస్తులు ఎక్కువ. తామిద్దరి మ□ధ్య ఫైనాన్షియల్ మేటర్స్ గురించి డిస్కషన్స్ రావని చెప్పింది కాజల్.
- నటిగా ఎంత బిజీగా ఉన్నా, బాబు ఆలనా పాలనకి ఇం పార్టెన్స్ ఇస్తానని చెప్పింది. 'సత్య భామ' షూటింగ్‌కి కొడుకుని ముంబై నుంచి తనతో పాటు తీసుకొచ్చింది. ప్రైవేట్ హౌస్‌లో ఉండి, బాబుతో టైమ్ స్పెండ్ చేసింది.
- పెళ్ళయిన తర్వాత హీరోయిన్లకి కెరీర్ ముగిసి పోయిం దనేది ఇప్పుడు కరెక్ట్ కాదని, కొత్తదారులకు తలుపులు తెరుచుకుంటాయని అంటుంది కాజల్ అగర్వాల్.

# క్యాన్సర్‌తో పోరాటం.. నా భర్తకు ఫోన్ చేసి అడిగేవాడు: సోనాలి బింద్రే



మురారి సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులను మురిపించిన బాలీవుడ్ బ్యూటీ సోనాలి బింద్రే. ఆ సినిమాతో ఒక్కసారిగా అభిమానుల గుండెల్లో తన పేరును లిఖించుకుంది. ఆ తర్వాత కూడా తెలుగులో పలు సూపర్ హిట్ సినిమాల్లో చేసింది. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూకు హాజరైన బాలీవుడ్ భామ తాను క్యాన్సర్ చికిత్స తీసుకున్న అనుభవాలను పంచుకుంది. ఆ సమయంలో తనకు ఓ స్టార్ హీరో పూర్తి మద్దతుగా నిలిచారని చెప్పుకొచ్చింది. ఇంతకీ ఎవరు ఆ స్టార్ హీరో తెలుసుకుందామా?

2018లో సోనాలి బింద్రేకు క్యాన్సర్ రావడంతో అమెరికాలోని న్యూయార్క్ వెళ్లి చికిత్స తీసుకుంది. ఆ సమయంలో తన చికిత్స గురించి పదే పదే ఆరా తీశారని తెలిపింది. నేను చికిత్స పొందుతున్నప్పుడు ఒకటి కాదు.. ఏకంగా రెండుసార్లు న్యూయార్క్ వచ్చాడని సోనాలి వెల్లడించింది. తనకు అత్యంత అవసరమైన సమయంలో హీరో సల్మాన్ ఖాన్ అండగా నిలిచారని గుర్తు చేసుకుంది. ఆ సమయంలో తన భర్తకు ఫోన్ చేసి అక్కడ సరైన వైద్యులు ఉన్నారో లేదో తెలుసుకోవాలి.. అంతేకాదు వారితో కూడా మాట్లాడాలని సల్మాన్ అడిగారని తెలిపింది.

అయితే ఇటీవల 'హమ్ సాత్ సాత్ హై' చిత్రీకరణ సమయంలో సల్మాన్ ఖాన్ తీరుపై సోనాలి విమర్శలు చేసింది. తనను కొట్టాలన్నంత కోపం వచ్చిందని తెలిపింది. 1999లో వచ్చిన హమ్ సాత్ హై సినిమా షూటింగ్‌లో సల్మాన్ నన్ను చూసి ముఖం చిట్లించేవాడు. అది చూసి నాకు చాలా కోపమొచ్చేది. తను నచ్చేవాడే కాదు. ఎప్పుడూ పోట్లాడుతూనే ఉండేవాళ్లమని వెల్లడించింది. ఇక సినిమాల విషయానికొస్తే సోనాలి బింద్రే 'ది బ్రోకెన్ న్యూస్' రెండో సీజన్‌లో కనిపించింది.



# ఇంగ్లాండ్ లయన్స్ 327 ఆలౌట్.. స్వల్ప ఆధిక్యంలో భారత్‌ఎ

**భారత్-ఎతో జరుగుతున్న రెండో అనధికార టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ లయన్స్ 327 పరుగులకు ఆలౌటైంది.**

**నార్తాంప్టన్:** భారత్‌ఎతో జరుగుతున్న రెండో అనధికార టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ లయన్స్ 327 పరుగులకు ఆలౌటైంది. దీంతో తొలి ఇన్నింగ్స్‌లో భారత్‌ఎ 21 పరుగుల స్వల్ప ఆధిక్యాన్ని సాధించింది. మూడోరోజు, ఆదివారం 192/3తో ఆటను ప్రారంభించిన లయన్స్.. పేసర్ ఖలీల్ అహ్మద్ (4/70) విజృంభించడంతో వరుసగా వికెట్లు కోల్పోయింది. ఒక దశలో 250270లోపు ఆలౌటయ్యే కనిపించిన లయన్స్.. టెయిలెండర్లు రాణించడంతో 300కుపైగా స్కోరు చేసింది. మూడో రోజు ఆట ఆరంభమైన కొద్దిసేపటికి ఖలీల్ స్వల్ప వ్యవధిలో నాలుగు వికెట్లు పడగొట్టి లయన్స్‌ను దెబ్బతీశాడు. జోర్డాన్ కాక్స్ (45; 65 బంతుల్లో) వికెట్‌కీపర్ జురెల్‌కు క్యాచ్ ఇచ్చాడు. కాసేపటికే ఖలీల్ వరుస బంతుల్లో జేమ్స్ రెవ్ (10), జార్జ్ హిల్ (0)ని వెనక్కి పంపాడు.

క్రిస్ వోక్స్ (5) కూడా ఖలీల్ బౌలింగ్‌లోనే పెవిలియన్ చేరాడు. మాక్స్ హోల్డెన్ (7; 32 బంతుల్లో)ని తుషార్ దేశ్‌పాండే ఔట్ చేశాడు. అప్పటికి స్కోరు 243/8. అయితే, చివరి రెండు వికెట్లు పడగొట్టడానికి భారత్‌ఎ బౌలర్లు తీవ్రంగా శ్రమించారు. ఫర్హాన్ అహ్మద్ (24; 87 బంతుల్లో), జోష్ టంగ్ (36*) తొమ్మిదో వికెట్‌కు 36 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఫర్హాన్‌ను నితీశ్ పెవిలియన్‌కు పంపి ఈ జోడీని విడదీశాడు. తర్వాత చిన్నపాటి జల్లు కురువడంతో ఆటకు కొద్దిసేపు అంతరాయం ఏర్పడింది. తిరిగి ఆట మొదలవగా.. జోష్ టంగ్, ఎడ్వర్డ్ జాక్ (16) నిలకడగా ఆడటంతో స్కోరు 300 దాటింది. ఈ జోడీ పదో వికెట్‌కు 48 పరుగులు జోడించింది. అన్షుల్ కాంబోజ్ బౌలింగ్‌లో ఎడ్వర్డ్ పదో వికెట్‌గా వెనుదిరిగాడు.అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో భారత్‌ఎ 348 పరుగులకు ఆలౌటైంది. కేఎల్ రాహుల్ (116) శతకం బాదగా.. ధ్రువ్ జురెల్

# గుకేశ్‌కు మూడో స్థానం



**ప్రపంచ ఛాంపియన్ గుకేశ్ (14.5) నార్వే చెస్ టోర్నీలో మూడో స్థానంతో సరిపెట్టుకున్నాడు. అమెరికా గ్రాండ్‌మాస్టర్ ఫాబియానో కరువానాతో ఆడిన ఆఖరి రౌండ్లో అతడు పరాజయం పాలయ్యాడు. ఈ గేమ్‌లో గెలిస్తే గుకేశ్ టైటిల్ నెగ్గేవాడు.**

**నార్వే చెస్ విజేత కార్ల్‌సన్**

**స్టావెంజర్:** ప్రపంచ ఛాంపియన్ గుకేశ్ (14.5) నార్వే చెస్ టోర్నీలో మూడో స్థానంతో సరిపెట్టుకున్నాడు. అమెరికా గ్రాండ్‌మాస్టర్ ఫాబియానో కరువానాతో ఆడిన ఆఖరి రౌండ్లో అతడు పరాజయం పాలయ్యాడు. ఈ గేమ్‌లో గెలిస్తే గుకేశ్ టైటిల్ నెగ్గేవాడు. కానీ ఓ పెద్ద తప్పిదంతో అతడు దెబ్బతిన్నాడు. డిఫెండింగ్ ఛాంపిన్ కార్ల్‌సన్ (నార్వే) 16 పాయింట్లతో విజేతగా నిలిచాడు. అర్జున్ ఇరిగేశి చివరి రౌండ్లో అర్మగెడాన్‌లో కార్ల్‌సన్‌ను ఓడించాడు. తొలుత ఇద్దరి మధ్య క్లాసికల్ ఫార్మాట్‌లో జరిగిన గేమ్ డ్రాగా ముగిసింది. ఈ గేమ్‌లో అసాధారణంగా ఆడిన అర్జున్ విజయం సాధించేలా కనిపించాడు. కానీ కార్ల్‌సన్ ఓటమి తప్పించుకుని డ్రాతో గట్టెక్కి అగ్రస్థానం సాధించాడు. కరువానా 15.5 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచాడు. అర్జున్ (13) 5వ స్థానంతో టోర్నీని ముగించాడు. మహిళల విభాగంలో అనా ముజిచుక్ (ఉక్రెయిన్) టైటిల్‌ను గెలుచుకుంది. ఆఖరి రౌండ్లో ఆమె అర్మగెడాన్‌లో వైశాలి చేతిలో ఓడినప్పటికీ 16.5 పాయింట్లతో అగ్రస్థానం సాధించింది. హంపి 13.5 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచింది. ఆమె అర్మగెడాన్‌లో జు వెంజున్ (చైనా) చేతిలో ఓడిపోయింది. వైశాలి 11 పాయింట్లతో అయిదో స్థానం సాధించింది.

**తొలిసారి టాప్10లో నలుగురు భారతీయులు:** ఫిడే చెస్ ర్యాంకింగ్స్‌లో తొలిసారి నలుగురు భారతీయులకు టాప్10లో చోటు దక్కింది. అర్జున్ ఇరిగేశి (4వ), గుకేశ్ (5వ), ప్రజ్ఞానంద (6వ)లకు అరవింద్ చిదంబరం తోడయ్యాడు. అర్మేనియాలో జరిగిన స్టెఫాన్ అవగ్యాన్ స్మారక టోర్నీలో విజేతగా నిలిచిన అరవింద్.. లైవ్ రేటింగ్స్‌లో 9వ స్థానానికి ఎగబాకాడు.





# తప్పు చేశా.. శ్రేయస్ అయ్యర్ నన్ను చెంపదెబ్బ కొట్టాల్సింది: శశాంక్ సింగ్

**ఐపీఎల్ 2025లో ముంబయితో జరిగిన క్వాలిఫయర్ 2లో శశాంక్ సింగ్‌పై శ్రేయస్ అయ్యర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. తాజాగా దీనిపై శశాంక్ స్పందించాడు.**

ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్ అదిరే ప్రదర్శన చేసి ఫైనల్‌కు వరకు వచ్చి చివరి మెట్టుపై బోల్తా పడింది. ఫైనల్‌లో ఆర్సీబీ చేతిలో 6 పరుగుల తేడాతో ఓడిపోయింది. లీగ్ దశలో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన పంజాబ్.. తొలి క్వాలిఫయర్‌లో బెంగళూరు చేతిలో ఓడింది. ఇక, కీలకమైన రెండో క్వాలిఫయర్‌లో ముంబయి ఇండియన్స్‌ను మట్టికరిపించి ఫైనల్‌కు దూసుకెళ్లింది. ముంబయితో చావోరేవో లాంటి మ్యాచ్‌లో పంజాబ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తన సహచర ఆటగాడు శశాంక్ సింగ్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. కీలక సమయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి శశాంక్ రనౌట్ కావడంతో శ్రేయస్ సీరియస్ అయ్యాడు. మ్యాచ్ గెలిచిన అనంతరం శశాంక్ కరచాలనం ఇవ్వడానికి ప్రయత్నించగా అయ్యర్ అతనివైపు కోపంగా చూసి ఏదో అన్నాడు. ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్ అయ్యాయి. తాజాగా ఈ విషయంపై శశాంక్ స్పందించాడు.ఆ మ్యాచ్‌లో ఘోర తప్పిదం చేశానని అంగీకరించాడు. ఆ సమయంలో తనను చెంపదెబ్బ కొట్టాల్సిందని అభిప్రాయపడ్డాడు.

'ప్రస్తుతం టీ20 క్రికెట్‌లో శ్రేయస్ అయ్యర్‌ను మించిన కెప్టెన్ లేడు. అతను ఆటగాళ్లకు స్వేచ్ఛను ఇస్తాడు. అందరినీ సమానంగా చూస్తాడు. శ్రేయస్ అటిట్యూడ్ చూపిస్తాడని ఎవరూ అనరు. డ్రెస్సింగ్ రూమ్‌లో యువ ఆటగాళ్లతో చాలా సరదాగా ఉంటాడు. మ్యాచ్ జరుగుతున్నప్పుడు సరైన సలహా ఇస్తే స్వీకరిస్తాడు. ఇలాంటి కెప్టెన్లు ఉండటం చాలా అరుదు. ముంబయితో మ్యాచ్‌లో నిర్లక్ష్యంగా వ్యవహరించి తప్పు చేశా. అలా చేసినందుకు శ్రేయస్ నన్ను చెంపదెబ్బ కొట్టాల్సింది. మా నాన్న కూడా నాపై సీరియస్ అయ్యారు. ఫైనల్ వరకు మాట్లాడలేదు. నేను క్యాజువల్‌గా, బీచ్‌లో నడిచినట్లు వెళ్లాను. ఇది చాలా కీలక సమయం. నీ నుంచి ఇది అస్సలు ఊహించలేదని శ్రేయస్ నాతో అన్నాడు. కానీ, తర్వాత అతను నన్ను డిన్నర్‌కు తీసుకెళ్లాడు' అని శశాంక్ సింగ్ పేర్కొన్నాడు.

# సీనియర్ల నిష్క్రమణ.. మార్పు దశను భారత్ సమర్థంగా డీల్ చేయగలదు: పాంటింగ్

**సీనియర్ల నిష్క్రమణతో చోటు చేసుకొనే మార్పు దశను భారత్ సమర్థంగా డీల్ చేయగలదని ఆసీస్ మాజీ కెప్టెన్ రికీపాంటింగ్ అభిప్రాయపడ్డాడు.**





సీనియర్ ఆటగాళ్ల స్థానాలను జట్టులో భర్తీ చేయడం సవాలుతో కూడుకున్నదని.. కానీ భారత్‌కు ఇది పెద్ద కష్టం కాదని ఆసీస్ మాజీ సారథి రికీ పాంటింగ్ పేర్కొన్నాడు. ఐసీసీ రివ్యూలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశాడు. "సుదీర్ఘకాలం టెస్ట్ క్రికెట్ ఆడిన అనుభవజ్ఞులను రీప్లేస్ చేయడం కష్టమే. ఏ దేశమైనా అలా చేయగలిగితే.. త్వరగా చేసేయాలి. భారత్‌లో ప్రతిభావంతులైన యువ ఆటగాళ్లు పెద్ద సంఖ్యలో అందుబాటులో ఉండటంతో రీప్లేస్ సులభంగా చేయొచ్చు. నేను గత పదేళ్లుగా ఐపీఎల్‌లో ప్రత్యక్షంగా చూస్తున్నాను. యశస్వీ ఎదగడం చూశాం. ఇలాంటి వారు భారత్ తరఫున అంతర్జాతీయ క్రికెట్ ఆడి అద్భుతంగా రాణించారు. ప్రతిభ ఆధారంగా భారత్ తేలిగ్గా ఆటగాళ్లను భర్తీ చేయగలదు. కానీ, అనుభవాన్ని భర్తీ చేయడం పెద్ద విషయం. యువ కెప్టెన్ గిల్ వద్ద కేఎల్ రాహుల్, బుమ్రా వంటి అనుభవజ్ఞులు ఉన్నారు. జట్టు పునర్నిర్మాణం కోణంలో చూస్తే.. టెస్ట్ ఆడే మరే దేశం చేయలేని విధంగా టీమ్ ఇండియా చేయగలదు" అని పాంటింగ్ అభిప్రాయపడ్డారు.

శుభ్‌మన్ గిల్‌కు భారత టెస్ట్ కెప్టెన్సీ అప్పగించడం సరైన నిర్ణయమేనని రికీ పాంటింగ్ పేర్కొన్నాడు. "జట్టు యాజమాన్యం సరైన నిర్ణయం తీసుకుందని భావిస్తున్నా. చాలా మంది విశ్లేషకులు దీంతో విభేదించారు. బుమ్రాను ఎందుకు తీసుకోలేదు? శుభ్‌మన్ వైపు ఎందుకు మొగ్గు చూపారు? అని కొందరు పెదవి విరిచారు. కానీ, అది సాధారణ విషయమని నేను భావిస్తున్నా. బుమ్రా గత కొన్నేళ్లుగా గాయాలతో బాధపడుతున్నాడు. కెప్టెన్‌కు అటువంటి పరిస్థితి రాకూడదని ఎవరైనా భావిస్తారు. దీర్ఘకాలంలో ఇది మంచి నిర్ణయంగా తేలుతుంది" అని పాంటింగ్ వివరించాడు.

# ఇంగ్లాండ్ టూర్‌లో కోహ్లీ, రోహిత్ లేకపోవడం నిరాశపర్చింది : క్రిస్ వోక్స్

**త్వరలో ఇంగ్లాండ్, భారత్ మధ్య ఐదు టెస్టుల సిరీస్ ప్రారంభంకానుంది. సీనియర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ టెస్టులకు వీడ్కోలు పలకడంతో ఈ సిరీస్‌లో టీమ్‌ఇండియాకు కఠిన సవాళ్లు ఎదురుకానున్నాయి.**

ఇంగ్లాండ్, భారత్ మధ్య జూన్ 20 నుంచి ఐదు టెస్టుల సిరీస్ ప్రారంభంకానుంది. శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని టీమ్‌ఇండియా ఇప్పటికే యూకేకు చేరుకుంది. సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లేకుండా సిరీస్ బరిలోకి దిగనుంది. ఇటీవల వీరిద్దరూ టెస్టులకు వీడ్కోలు పలకగా.. అశ్విన్ అంతకుముందే సుదీర్ఘ ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో యువ ఆటగాళ్లను జట్టులోకి తీసుకున్నారు. ప్రస్తుతం టీమ్‌లో ఉన్న చాలామందికి ఇంగ్లాండ్‌లో ఆడిన అనుభవం లేదు. దీంతో టీమ్‌ఇండియా ఎలాంటి ఆడుతుందనే దానిపై ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో ఇంగ్లాండ్ ఫాస్ట్‌బౌలర్ క్రిస్ వోక్స్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు టెస్టులకు వీడ్కోలు పలకడంపై స్పందించాడు.

**సీనియర్ల నిష్క్రమణ.. మార్పు దశను భారత్ సమర్థంగా డీల్ చేయగలదు: పాంటింగ్**

'కొన్నేళ్లపాటు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ అద్భుతంగా ఆడారు. వారు టెస్టు క్రికెట్‌లో లేకపోవడం నిరాశకు గురిచేసింది. కానీ, భారత క్రికెట్‌కు మంచి బ్యాటింగ్ డెప్త్ ఉంది. యువ ఆటగాళ్లు తమను తాము నిరూపించుకునేందుకు ప్రయత్నిస్తారు. ఉన్నత ప్రమాణాలు కలిగిన ఆటగాళ్లే జట్టులోకి వస్తారని భావిస్తున్నా. ఎలాంటి పరిస్థితుల్లోనే టీమ్‌ఇండియా కఠిన ప్రత్యర్థే. ఎక్కడ ఆడినా గట్టిపోటీ ఇస్తుంది. వారి బ్యాటర్లు ఎప్పుడూ మెరుగైన ప్రదర్శన చేస్తారు. ఈ సిరీస్‌లో మాకు కఠిన సవాళ్లు ఎదురుకానున్నాయి. ఇంగ్లాండ్ లయన్స్, భారత్ ఎ మధ్య జరుగుతున్న రెండో అనధికార టెస్టులో కేఎల్ రాహుల్ అద్భుతంగా ఆడాడు. పిచ్ బౌలింగ్‌కు అనుకూలిస్తున్న వేళ రోజంతా క్రీజులో నిలదొక్కుకుని శతకం బాదాడు' అని క్రిస్ వోక్స్ తెలిపాడు.



ఇంగ్లాండ్ లయన్స్, భారత్ ఎ మధ్య ప్రస్తుతం రెండో అనధికార టెస్టు జరుగుతున్న సంగతి తెలిసిందే. రాహుల్ (116; 168 బంతుల్లో) ఆకట్టుకోవడంతో తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 348 పరుగులకు ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన లయన్స్.. రెండో రోజు, శనివారం ఆట ముగిసే సమయానికి 3 వికెట్ల నష్టానికి 192 పరుగులు చేసింది. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో క్రిస్ వోక్స్ 20 ఓవర్లు వేసి యశస్వి జైస్వాల్ (17), అభిమన్యు ఈశ్వరన్ (11), కరుణ్ నాయర్ (40) వికెట్లు పడగొట్టాడు.

# ఘనంగా రింకూ సింగ్ ఎంగేజ్‌మెంట్.. మాజీ సీఎం సహా ప్రముఖులు హాజరు





**టీమిండియా విధ్వంసకర బ్యాటర్ రింకూ సింగ్ ఎంగేజ్‌మెంట్ ఇవాళ (జూన్ 8) లక్నోలోని ద సెంట్రమ్ ఫైవ్ స్టార్ హోటల్‌లో ఘనంగా జరిగింది. రింకూ సమాజ్‌వాది పార్టీ ఎంపీ (లోక్‌సభ) ప్రియా సరోజ్‌ను నిశ్చితార్థం చేసుకున్నాడు. ఇవాళ మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో రింకూ, సరోజ్ నిశ్చితార్థం రింగులు మార్చుకున్నారు. ఈ వేడుకకు రింకూ, సరోజ్ కుటుంబ సభ్యులతో పాటు క్రికెట్, రాజకీయ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు.**

తెలుపు, పింక్ కలర్ ఔట్ ఫిట్‌లలో రింకూ, సరోజ్ జోడీ చూడముచ్చటగా ఉంది. ఈ వేడుకకు యూపీ మాజీ సీఎం, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, అతని భార్య డింపుల్ యాదవ్, బిగ్‌బీ సతీమణి, సమాజ్‌వాది పార్టీ ఎంపీ జయా బచ్చన్, సమాజ్‌వాది పార్టీ సీనియర్ లీడర్ ప్రొఫెసర్ రామ్‌గోపాల్ యాదవ్, ఇక్రా హసన్ (సరోజ్ క్లోజ్ ఫ్రెండ్), బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా, ఉత్తర్‌ప్రదేశ్ మాజీ క్రికెటర్లు ప్రవీణ్ కుమార్, పియుశ్ చావ్లా, ఉత్తర్‌ప్రదేశ్ రంజీ జట్టు కెప్టెన్ ఆర్యన్ జుయల్ తదితరులు హాజరయ్యారు. వేడుక అనంతరం అతిథులకు దేశీయ విందుతో పాటు యురోపియన్ వంటాలను వడ్డించారు. ఎంగేజ్‌మెంట్ వీడియో సోషల్‌మీడియాలో వైరల వుతుంది.

27 ఏళ్ల రింకూ ఇటీవల ముగిసిన ఐపీఎల్ 2025 సీజన్‌లో పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు. ఈ సీజన్‌లో అతను 29.42 సగటున, 153.73 స్ట్రయిక్‌రేట్‌తో 206 పరుగులు మాత్రమే చేశాడు. ఈ సీజన్‌లో అతను ప్రాతినిధ్యం వహించిన కేకేఆర్ పాయింట్ల పట్టికలో చివరి నుంచి మూడో స్థానంలో నిలిచింది. ఆ జట్టు 14 మ్యాచ్‌ల్లో కేవలం ఐదింట మాత్రమే గెలుపొందింది. రింకూ అంతర్జాతీయ కెరీర్ విషయానికొస్తే.. భారత్ తరఫున 33 టీ20లు, రెండు వన్డేలు ఆడాడు. ఇందులో 3 అర్ధ సెంచరీల సాయంతో 601 పరుగులు చేశాడు.

సరోజ్ విషయానికొస్తే.. 26 ఏళ్ల సరోజ్ ప్రస్తుతం ఉత్తర్‌ప్రదేశ్‌లోని మఛ్లిషెహర్ లోక్‌సభ స్థానం నుంచి ఎంపీగా ఉన్నారు. 2024 జనరల్ ఎలెక్షన్స్‌లో ప్రియా సిట్టింగ్ బీజేపీ ఎంపీ బీపీ సరోజ్‌పై 35000 ఓట్ల తేడాతో గెలుపొందింది. ప్రియాకు ఇవే తొలి ఎన్నికలు.వారణాసికి చెందిన సరోజ్ పాలిటిక్స్‌లోకి రాక ముందు 'లా'లో బ్యాచ్‌లర్ డిగ్రీ పొందారు. సరోజ్ తన ఉన్నత చదువులను ఢిల్లీలో పూర్తి చేశారు. సరోజ్ తండ్రి తూఫానీ సరోజ్ మూడు సార్లు ఎంపీగా పని చేశారు. ప్రస్తుతం అతను జౌన్‌పూర్ జిల్లాలోని కేరాకట్ అసెంబ్లీ స్థానం నుంచి సమాజ్‌వాదీ పార్టీ ఎమ్మెల్యేగా ఉన్నారు.

# ఒకే ఓవర్‌లో 5 సిక్సర్లు.. విండీస్ బ్యాటర్ల బీభత్సం

మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో ఇవాళ (జూన్ 8) జరుగుతున్న రెండో మ్యాచ్‌లో వెస్టిండీస్ లోయర్ ఆర్డర్ బ్యాటర్లు బీభత్సం సృష్టించారు. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన విండీస్ ఆదిలో నిదానంగా ఆడినా, ఇన్నింగ్స్ చివర్లో చెలరేగింది. లోయర్ ఆర్డర్ బ్యాటర్లు రోవ్‌మన్ పావెల్ (15 బంతుల్లో 34; 3 ఫోర్లు, 2 సిక్సర్లు), రొమారియో షెపర్డ్ (11 బంతుల్లో 19; 2 సిక్సర్లు), జేసన్ హోల్డర్ (9 బంతుల్లో 29 నాటౌట్; 2 ఫోర్లు, 3 సిక్సర్లు), రోస్టన్ ఛేజ్ (1 బంతిలో 6 పరుగులు (నాటౌట్) ఆకాశమే హద్దుగా బ్యాటింగ్ చేశారు. ఫలితంగా ఆ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 196 పరుగులు చేసింది. 16 ఓవర్లలో తర్వాత 121/4గా ఉండిన విండీస్ స్కోర్.. చివరి 4 ఓవర్లలో రాకెట్ లాగా దూసుకోపోయింది. పావెల్, షెపర్డ్, హోల్డర్, ఛేజ్ విజృంభించడంతో 4 ఓవర్లలో ఏకంగా 75 పరుగులు వచ్చాయి. ఆదిల్ రషీద్ వేసిన 19 ఓవర్లో హోల్డర్, షెపర్డ్ ఊచకోత కోశారు. ఈ ఓవర్‌లో ఇరువురు కలిసి 5 సిక్సర్లు బాదారు. ఫలితంగా ఆ ఓవర్‌లో 31 పరుగులు వచ్చాయి. అంతకుముందు 17 ఓవర్లో 20, 18వ ఓవర్‌లో 8, ఆఖరి ఓవర్‌లో 16 పరుగులు వచ్చాయి. కాగా, ఈ సిరీస్‌లో జరిగిన తొలి టీ20లో ఇంగ్లండ్ 21 పరుగుల తేడాతో గెలుపొందింది. ఆ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 188 పరుగులు చేసింది. జోస్ బట్లర్ (96) తృటిలో సెంచరీ మిస్ అయ్యాడు. జేమీ స్మిత్ (38), జేకబ్ బేతెల్ (23 నాటౌట్) రెండంకెల స్కోర్లు చేశారు. విండీస్ బౌలర్లలో షెపర్డ్ వికెట్లు తీశాడు. అనంతరం బరిలోకి దిగిన విండీస్.. లియామ్ డాసన్ (40204) చెలరేగడంతో నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 167 పరుగులే చేయగలిగింది. ఇంగ్లండ్ బౌలర్లలో పాట్స్, జేకబ్ బేతెల్ తలో 2 వికెట్లు తీశారు. విండీస్ ఇన్నింగ్స్‌లో ఎవిన్ లెవిస్ (39) టాప్ స్కోరర్ కాగా.. ఛేజ్ 24, జాన్సన్ ఛార్లెస్ 18, రోవ్‌మన్ పావెల్ 13, ఆండ్రీ రసెల్ 15, షెపర్డ్ 16, హోల్డర్ 16 (నాటౌట్) పరుగులు చేశారు.

